

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 3, ఆగష్టు 2025 | 16 పేజీలు


## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు ఎస్పీ అశోక్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (ఆగస్టు 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.




2వ పేజీలో...

## పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యం

- చివరి లబ్ధిదారుడి వరకు ఇందిరమ్మ ఇండ్లు
- గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు
- ప్రతి కుటుంబానికి నెలకు 1200 రూపాయల ఉచిత బియ్యం
- అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డుల జారీ
- మహిళల కోసం మంథనిలో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు కృషి

**ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

మంథని ప్రభాత వార్త : పేద ప్రజల అభ్యున్నతే లక్యంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర ఐ.టి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డుల జారీ చేయాలని ప్రతిపక్షంలో అనేక సందర్భాలలో ధర్నాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిరక్ష్యంల్ల చేసిందని అన్నారు.

## రైతును రారాజును చేయడమే

# మోదీ లక్ష్యం..

- 11 ఏళ్లలో రైతుల కోసం రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన మోదీ ప్రభుత్వం
- ఎరువుల కోసమే సబ్సిడీ రూపంలో రూ.11 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేశాం
- కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతుల ఖాతాల్లో రూ.3 లక్షల 69 వేల 561 కోట్లు
- సైకిళ్ల పంపిణీకి దేశవ్యాప్త ప్రచారం లభిస్తోంది
- ప్రభుత్వ స్కూళ్ల బలోపేతానికి మరింత కృషి చేస్తా : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

చొప్పదండి ప్రభాతవార్త, రైతును రా రాజును చేయడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు ఈ మేరకు కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని హరికిషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో కిసాన్ సమ్మాన్ నిధి, పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపమని సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం... రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదని అన్నారు.




2వ పేజీలో...

## రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

- నకిలీ ఎరువులు విత్తనాలు విక్రయించరాదు
- షాపులలో ధరల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- విత్తనాలు ఎరువులు ఎక్కువ ఆధారకు విక్రయిస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



2వ పేజీలో...




# పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులకు నూతన రేషన్ కార్డులతో పాటు 50 నుంచి 60 రూపాయల విలువ చేసే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.రేషన్ ద్వారా దొడ్డ బియ్యం సరఫరా చేయడం ద్వారా రీసైక్లింగ్ గుర్తె అక్రమార్కులు మాత్రమే బాగు పడ్డారని, నేడు సన్న బియ్యం సరఫరా పేద ప్రజలకు ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి సగటున నెలకు 1200 రూపాయల విలువ గల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ కార్యక్రమం సక్రమంగా చేయాలని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం కోసం పెద్ద ఎత్తున ఆదర్శ పాఠశాలలను మన హయాంలో ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. వేములవాడ రాజన్న, కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి, సమక్క సారలమ్మ జాతర వెళ్లడానికి, రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేసేందుకు ఆర్టీసీ బస్సుల్లో ప్రభుత్వం సౌకర్యం కల్పించిందని అన్నారు. ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణించే మహిళలకు ఇప్పటి వరకు 200 కోట్ల పైగా జీరో టికెట్లు జారీ 6680 కోట్ల రూపాయలు మహిళల తరపున ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. పేద ప్రజల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాల పథకం డబ్బులను గత ప్రభుత్వం జమ చేయ లేదని మంత్రి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమం మళ్ళీ ప్రారంభించామని అన్నారు. మహిళలు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందేందుకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్క్ మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు వ్యాపార నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు వీహబ్ ఉప కేంద్రం పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద డైయిరీ, పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. మహిళలకు మంథని లో కుట్టు మిషన్ శిక్షణ అందిస్తున్నామని, రాబోయే కాలంలో కొన్ని కంపెనీలను ఇక్కడ ఏర్పాటు ప్రతిపాదనలు ఆలోచిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టామని అన్నారు. రైతు సోదరులకు ఒకే సంవత్సరంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రైతు భరోసా సొమ్ము విడుదల చేశామని అన్నారు. ఆరోగ్య పరిమితి 10 లక్షలకు పెంచామని, మొదటి సంవత్సరంలో 60 వేల నిరుద్యోగ యువతకు ప్రభుత్వ నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు ఉపాధి కల్పించాలని గతంలో ఎన్నడు లేని విధంగా భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం జరిగిందని అన్నారు. ఇండ్ల స్థలాలు లేని నిరు పేదలకు ప్రభుత్వ భూములను కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు కట్టించే సంకల్పం చేస్తున్నామని అన్నారు. అడవి సోమన పల్లి లో 200 కోట్లు ఖర్చు చేసి కార్పొరేట్ స్థాయికి దీటుగా ఉండేలా ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు



పెంచామని అన్నారు.గత 20 నెలల కాలంలో ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించిన ప్రాధాన్యత పై సంబరాలు చేసుకుంటూ భవిష్యత్తులో మహిళల అభ్యున్నతికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవడానికి మహిళా శక్తి సంబరాలు జరుపుకుంటున్నామని అన్నారు.జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డుల ద్వారా 25 వేల పైగా ప్రజలకు లబ్ది పొందనున్నారని తెలిపారు. రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందని, ప్రజలు నేరుగా ప్రజా పాలన కేంద్రాలు మీ సేవా సెంటర్ల ద్వారా దరఖాస్తు చేసుకుంటే విచారించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారుఅనంతరం మంత్రి శ్రీధర్ బాబు రామగిరి, మంథని, ముత్తారం, కమాన్ పూర్ మండలాలకు చెందిన 2389 స్వశక్తి మహిళా సంఘాలకు 2 కోట్ల 37 లక్షల వడ్డీ రాయితీ చెక్కు, సహజంగా మరణించిన 17 మంది సంఘ సభ్యులకు 14 లక్షల 66 వేల 344 రూపాయల లోన్ బీమా చెక్కు, ప్రమాదవశాత్తు మరణించిన ఒక మహిళా సంఘ సభ్యురాలి కుటుంబానికి 10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు, 385 శివశక్తి మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా మూడు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.అంతకుముందు మంథని పట్టణం లో పెట్రోల్ బంక్ ఏరియా ,పెద్దపల్లి రోడ్డు, గోదావరిఖని రోడ్డులో 6 కోట్ల 70 లక్షల రూపాయలతో నెలకొల్పిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించారు, అనంతరంమంథని ఎంపిడీవో కార్యాలయం వద్ద మంథని పట్టణంలో 20 కోట్ల 50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే 410 ఇందిరమ్మ ఇండ్ల పైలాన్, 7 గ్రామాలలో కోటి 40 లక్షలతో నిర్మించే గ్రామపంచాయతీ భవనాలకు, ఎక్లాస్పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2 కోట్ల 70 లక్షలతో నూతనంగా నిర్మించబోతున్న బాయ్స్ హాస్టల్ భవనానికి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సింగరేణి సిఎస్ఆర్ నిధుల కింద పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే క్యూఆర్ కోడ్ పుస్తకాలు పంపిణీ చేసారు. అటవీశాఖ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, శశి భూషణ్ కాచే, మంథని సురేష్, అదనపు కలెక్టర్ డి.వేణు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆన్నయ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రసాద్, మాజీ సర్పంచ్ ఓ ద్యాల శ్రీనివాస్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

**నకిలీ ఎరువులు విత్తనాలు విక్రయించరాదు**

**షాపులలో ధరల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి**

**రైతులకు అవసరమైన మేరకే ఎరువులు అందజేయాలి**

**విత్తనాలు ఎరువులు ఎక్కువ ఆధారకు విక్రయిస్తే చర్యలు**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఎరువులు విత్తనాలు అధిక ధర నాకు అమ్మడం, నకిలీ ఎరువులు విత్తనాలు రైతులకు విక్రయిస్తే షాప్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం మన గ్రోమోర్ దుకాణంలో ఎరువుల సరఫరా పై జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎరువుల విక్రయాలకు సంబంధించినన రికార్డులను పరిశీలించారు. ఎరువుల దుకాణం ముందు సూచిక బోర్డు తప్పనిసరి ఉంచాలని, సూచిక బోర్డుపై ఎరువులు మందులు మరియు విత్తనాలు ధరల పట్టిక లో ధరలు రాయాలని, రైతులకు సరైన ధరలకు అమ్మాలని సూచించారు. అదే విధంగా రైతులకు ఎరువులు విత్తనాలు నాణ్యతమైనవి అందించాలని, కాలం చెల్లిన ( ఎక్స్ పైర్ ) మందులను రైతులకు అమ్మ రాదుని పేర్కొన్నారు. ఎరువులు మరియు స్ప్రే మందులు సరైన ధరలకు అమ్మాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులతో ఒక ఎకరానికి ఎంత ఎరువులు వేస్తున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత మైన మందులు ఇస్తున్నారా. అడిగి తెలుసుకున్నారు. దుకాణదారు యజమానులకు రైతులకు నాణ్యతలేని ఎరువులు మందులు విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా షాపులలో ఇతర పరికరాలు కానీ ఇతర వస్తువులు ఏమైనా ఉంటే విక్రయించవద్దని రైతులకు అధిక మొత్తంలో ఎరువులు అందజేయడం అధిక ధరకు విక్రయించడం సరికాదని రైతులను మోసం చేసినట్లు తెలిస్తే నిబంధనలను వ్యతిరేకంగా క్రయ విగ్రహాలు జరుగుతే నిబంధన ప్రకారం షాపులు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, మండల అధికారి ఏవో వినీల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతును రారాజును చేయడమే మోదీ లక్ష్యం

**11 ఏళ్లలో రైతుల కోసం రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన మోదీ ప్రభుత్వం**

**ఎరువుల కోసమే సబ్సిడీ రూపంలో రూ.11 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేశాం**

**కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతుల ఖాతాల్లో రూ.3 లక్షల 69 వేల 561 కోట్లు**

**సైకిళ్ల పంపిణీకి దేశవ్యాప్త ప్రచారం లభిస్తోంది**

**ప్రభుత్వ స్కూళ్ల బలోపేతానికి మరింత కృషి చేస్తా : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**చొప్పదండి ప్రభాతవార్త,** రైతును రా రాజును చేయడమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు ఈ మేరకు కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని హరికిషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో కిసాన్ సమ్మాన్ నిధి, పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపమని సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం... రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గత 11 ఏళ్లలో రైతుల సంక్షేమం, వ్యవసాయం, అనుబంధ రంగాలకు దాదాపు రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత మోదీ సర్కార్ కే దక్కిందన్నారు. రైతును రారాజు చేయడమే లక్ష్యంగా నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే కిసాన్ సమ్మాన్ నిధి పేరిట గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3.89 లక్షల కోట్లను జమ చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రములో ఇప్పటివరకు 30 లక్షల 80 వేల మందికిపైగా రైతుల ఖాతాల్లో రూ.13 వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసి నుంచిప్రధాని నరేంద్రమోదీ చేసిన ప్రసంగాన్ని వర్చువల్ గా బండి సంజయ్ తిలకించారు. అనంతరం మోదీ బటన్ నొక్కి20వ విడత కిసాన్ సమ్మాన్ నిధులను దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడారు.కరీంనగర్ జిల్లాలో లక్షా 81 వేల 305 మంది రైతుల ఖాతాల్లో రూ.36 కోట్ల 26 లక్షల 10 వేలను.. ఒక్క చొప్పదండి మండలంలోనే 4 వేల 612 మంది రైతుల అకౌంట్లలో రూ.92 లక్షల 24 వేలను జమ చేసినట్లు పేర్కొన్నారు. కాశీ విశ్వనాథుడి ప్రసాదంగా కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును రైతులకు అందజేయడం గొప్ప కార్యక్రమం అన్నారు. ప్రపంచంలోనే ఇంత పెద్ద గొప్ప స్కీం మరొకటి లేదు అని పేర్కొన్నారు. దళారులు, పైరవీలతో పనిలేకుండా నేరుగా ఏటా రూ.6 వేలను మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తొలిసారి 2019 ఫిబ్రవరిలో ఈ మహోత్తర కార్యక్రమాన్ని ప్రారంభించామని.. అప్పటినుంచి ఇప్పటివరకు ఇబ్బందులు ఎదురైనా క్రమం తప్పకుండా రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధులను జమ చేస్తున్నట్లు వివరించారు.ఐదేళ్లలో 19వ విడతలుగా ఈ స్కీం కింద రూ.3 లక్షల 69 వేల 561 కోట్లను రైతుల అకౌంట్లలో జమ చేశామని.. 20వ విడత కింద నేడుమరో 20 వేల 834 కోట్ల రూపాయలను 9 కోట్ల 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. గత 19 దఫాలుగా ఒక్క తెలంగాణ రైతాంగానికి 13 వేల 8 కోట్ల 29 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈరోజు మరో రూ.620 కోట్లను జమ చేస్తుండటం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికలు, ఓట్లతో సంబంధం లేకుండా రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు. రష్యా ,ఉక్రెయిన్ యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాల కారణంగాఅంతర్జాతీయ మార్కెట్లలో యూరియా ధరలు పెరిగినా.. మన దేశ రైతులపై భారం పడకుండా మోదీ ప్రభుత్వం తక్కువ ధరలకే ఎరువులు పంపిణీ చేస్తుందని గుర్తు చేశారు.ఎరువుల సబ్సిడీ పేరుతో ఒక్కో ఎకరాకు 18 వేల చొప్పున.. 5 ఎకరాలున్న రైతుకు ఒక్క సీజన్ కే 90 వేల రూపాయలు ఆదా అవుతున్నాయని పేర్కొన్నారు ఢిల్లీలో ఎంపీలు సైకిళ్ల పంపిణీ గురించి అడుగుతున్నారు.. పార్లమెంట్ నియోజకవర్గంలో టెన్త్ విద్యార్థులకు అందించే సైకిళ్ల పంపిణీకి అద్భుతమైన స్పందన లభిస్తోంది అని అన్నారు. దేశవ్యాప్తంగా . ఢిల్లీలో చాలా మంది ఎంపీలు ఇదే విషయంపై అడుగుతున్నారని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. సైకిళ్ల పంపిణీకి ప్రధాన కారణం ప్రజా సంగ్రామ యాత్రలో నిర్మల్ నిర్మల్ జిల్లాలో అనుభవాలేనని.. క స్కూల్ వెళ్లడానికి సైకిల్ లేక చదువుకు దూరమైన విద్యార్థి దుస్థితిని చూసిన తరువాతే సైకిళ్ల పంపిణీ చేయాలనే ఆలోచన వచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయులు.. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హులైన ఉపాధ్యాయులు ఉన్నారని.. అక్కడ చదివితే విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా మారుతారని కేంద్రమంత్రి పేర్కొన్నారు.ఇంటి నుండి స్కూల్ వరకు నడిచే అవకాశం లేకుండా సైకిళ్లను అందజేస్తున్నట్లు చెప్పారు. సైకిల్ వల్ల సమయం ఆదా అవు తుందన్నారు. స్పెషల్ క్లాసులకు ఇబ్బంది లేకుండా హాజరయ్యే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాగా చదివి టెన్త్ ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు ఇంటర్ లో స్కూటీ ఇచ్చేందుకు కృ షి చేస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థులు తలదించుకొని పుస్తకాలు చదివితే భవిష్యత్తులో తల ఎత్తుకునేలా ఉన్నత స్థానాల్లో ఉంటారని పేర్కొన్నారు.

**కేంద్ర మంత్రి గొప్ప సంకల్పం.. చేశారు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ..** కేంద్రమంత్రి గొప్ప సంకల్పం చేసి పార్లమెంట్ పరిధిలో పదో తరగతి విద్యార్థులకు 20వేల సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. సైకిళ్ల పంపిణీ చేస్తున్న పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందన్నారు. త్వరలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించే ప్రత్యేక తరగతులకు వెళ్లేందుకు సైకిళ్లు ఉపయోగపడతాయి న్నారు. కష్టాలు చూసి భయపడకుండా లక్ష్యం ఎంచుకొని ముందుకు సాగితే ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి డీఈవో చైతన్య జైనీ ఆర్డీవో మహేశ్వర రావు మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్ మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ఎంపీడీవో వేణుగోపాల్ రావు మండల విద్యాధికారి పి మోహన్ మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ బీజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి బీజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు చేపూరి సత్యనారాయణ భక్తుల లక్ష్మీనారాయణ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ పట్టణ శాఖ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవిద్యార్థులు కేంద్రమంత్రికి రాఖీలు కట్టారు.

# గొర్రెల స్కామ్‌లో దూకుడు పెంచిన విజిలెన్స్

-గొర్రెల పంపిణీలో సీపీటీ టీం నిర్వాహకులేసూత్రదారులు
-100 కోట్ల పైన స్కాం
-బ్రోకర్లతో కుమ్మక్కై భారీగా రీసైక్లింగ్ విధానం
-ఒక్కో యూనిట్కురూ. 20 నుండి 30 వేలు కమీషన్లు
-బినామీ పేర్లతో బ్యాంకు అకౌంట్లు తెరిచిన గొర్రెల స్కాం నిర్వాహకులు
- అధికారుల గత బ్యాంకు అకౌంట్లుతనిఖీ చేస్తే తేలనున్న నిజా నిజాలు
-విజిలెన్స్ విచారణతో పూర్తిస్థాయిలో పూర్తిస్థాయి బయటపడనున్న అవినీతి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

గత ప్రభుత్వం గొల్ల, కురుమ, యాదవుల అభివృద్ధి కొరకై గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలనిఆదేశించింది. కానీ నిబంధనలకు వ్యతిరేకంగాసీపీటీ టీం (సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ టీం)లుఏర్పాటు చేయగా, బ్రోకర్లు, గొర్రెల రవాణాకాంట్రాక్టర్లు కుమ్మక్కై రీసైకిలింగ్ చేసి, అనేఅవినీతికి పాల్పడ్డట్లు గతంలోనే పలు ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్ దూకుడు పెంచడంతో బయటపడుతున్న నిజానిజాలుకాగా జగిత్యాల జిల్లాలో 18 మండలాల్లో మొదటివిడుతలో సీపీటీ టీంల ఆధ్వర్యంలో రిసైకిలింగ్ విధానం ద్వారా 17 వేయూనిట్ల గొర్రెల పంపిణీచేసినట్లు భారీ ఎత్తున అవినీతి జరిగినట్లు గతంలోనే పలువురు నుండి విమర్శలు వెల్లి వెతినాయి కాగా ప్రభున్విబంధనల ప్రకారం లబ్దిదారుని ఎంపిక చేయాలంటే గ్రామ సభ ఏర్పాటుచేసి 18 సంవత్సరాలు నిండిన వారిని సంఘంలో సభ్యత్వం ఉన్నవారినిమాత్రమే ఎంపికకు అర్హులు. ఎంపిక చేయడంలో మండల పశు వైద్యాధికారిమండల తహశీల్దార్ మండల ఎంపిడివోల సమక్షంలో గ్రామసభలునిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. కానీ కొందరు పశువైద్యులు 2017సంవత్సరంలో సంబంధిత అధికారులు సంతకాలు లేకుండానే లబ్దిదారులనుఎంపిక చేసినట్లు రికార్డులలో నమోదు చేసినట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. కాగా ప్రభుత్వం ఒయూనిట్కు ఒక లక్ష 25 వేలు కేటాయించగా అందులో లబ్దిదారులు వాటా కిం31250 రూపాయలు బ్యాంక్ డిడిల రూపకంగా చెల్లించాల్సి ఉంటుంది. లబ్దిదారునికి 20 ఆడగొర్రెలు ఒక మగ గొర్రె నిబంధన ప్రకారంసిపిటి టీం లీడర్లు అందజేయాల్సి ఉంటుంది. గతంలో మండలాల్లోపనిచేస్తున్న పశువైద్య అధికారులకు గొర్రెల కొనుగోలు కార్యక్రమంలో అప్పటిజిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సిపిటి టీం లీడర్లుగా బాధ్యతలుఅప్పగించారు. వీరు గొర్రెల యూనిట్లు కొనుగోలుకై పొదిలి,ప్రకాశం, మాచర్ల, కనిగిరి, కర్నూల్, ఉదయగిరి, జగ్గాసాగర్ తదితర ప్రాంతాలకువెల్లి అక్కడ ఏరియా బ్రోకర్ల ద్వారా గొర్రెలు కొనుగోలు చేసినట్లు గొర్రెల యూనిట్ల లబ్ధిదారులు గతంలోనే పేర్కొన్నారు .. కాగా జిల్లాలో 17 వేల యూనిట్లకుసంబంధించిన 3.57 లక్షల గొర్రెలు లబ్దిదారులకు పంపిణీ చేయాల్సి ఉండగా, సిపి టీ నిర్వాహకులు బ్రోకర్లు, రవాణా కాంట్రాక్టర్లతో కుమ్మక్కైసుమారు 50 వేల గొర్రెలు కొనుగోలు చేసి వాటినే లబ్దిదారులకు అందజేస్తూమళ్లీ లబ్దిదారుల నుండి గొర్రెలను తీసుకొని, ఇతర లబ్దిదారులకు అందజేస్తూరీసైకిలింగ్ విదానం ద్వారా 17 వేల యూనిట్లు పంపిణీ చేయకున్నా చేసినట్లు లబ్ధిదారులు పేర్కొనడం గమనార్హం.దీంతో ఇటీవల నూతన ప్రభుత్వం గొర్రెల పంపిణీ అక్రమాలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించగా ఎన్నో అవకత వెలుగులోకి వస్తున్నాయి. ఆ ప్రాంతంలో గొర్రెల కొనుగోలు చేసిన అనంతరం అదేబ్రోకర్చే ఒక యూనిట్కు 80 వేలు, 86వేలు, 90 వేలు వరకు మాట్లాడుకొనివారితోనే ఆ బ్రోకర్ జగిత్యాలకు వచ్చి ఒక రోజు తర్వాత గొర్రెల చెవులుకత్తిరించి అవే గొర్రెలను మళ్లీ ఆంధ్ర ప్రాంతానికి తరలించి కొద్ది రోజుతర్వాత వాటిని మళ్లీ రీసైకలింగ్ విధానంలో అప్పట్లో అధికారుల ద్వారా యూనిట్లను కొనుగోలు చేసిమళ్లీ పంపిణీ కార్యక్రమం చేసినట్లు పలువురు లబ్ధిదారులుపేర్కొన్నారు. మొదటి విడుత గొర్రెల పంపిణీలో గొల్ల కురుమలకునాణ్యతలేని గొర్రెలు ఇవ్వడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయామనిపలువురు లబ్దిదారులు గతంలోనే వాపోయినరు . కాగా 2017,2018 సంవత్సరంలోమొదటి విడుత గొర్రెల పంపిణీలో 17 వేల యూనిట్లు గొర్రెల పంపిణీచేశారని చెబుతున్నప్పటికీ లబ్దిదారులు డిడిలు కట్టగా కొందరి లబ్దిదారులకుయూనిట్లో సగం గొర్రెలు మాత్రమే ఇవ్వగా, మరికొందరు లబ్దిదారులకుపొట్టేలలు ఇవ్వకనే యూనిట్లను అందజేసినట్లు సంతకాలు తీసుకున్నారనికొందరి లబ్దిదారులకు బక్క గొర్రెలు యూనిట్లు ఇవ్వగా లబ్దిదారులు గొర్రెలుబాగా లేవని పేర్కొనగా కొన్ని డబ్బులు అందజేసి మరుసటి రోజు గొర్రెయూనిట్లను తరలించుకొని పోయారని గతంలోనే లబ్ధిదారులు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో సిపిటి టీం నిర్వాహకులు బ్రోకర్లుఒక్కొక్క యూనిట్కు రూ.20 నుండి 30 వేల వరకు కమీషన్లుతీసుకుంటున్నట్లు లబ్దిదారులు గతంలోనే పేర్కొన్నారు. కాగా సిపిటి టీం బ్రోకగ్లొర్రెల రవాణా కాంట్రాక్టర్ రీసైకిలింగ్ పాత్ర పోషించి లబ్దిదారులకు అన్యాయంజరగడంలో ముఖ్యపాత్ర వీరిదేనని పలువురు లబ్దిదారులు గతంలోనే పేర్కొన్నారు.సిపిటి టీంనిర్వాహకులు, బ్రోకర్ల, గొర్రెల రవాణా కాంట్రాక్టర్ల వీరి గత బ్యాంక్ అకౌంట్లు, వీరి బినామీ ఎకౌంట్లుపరిశీలిస్తే నిజానిజాలు తేలనున్నాయని అప్పట్లోనే లబ్దిదారులు పేర్కొంటున్నారు. కోట్లాదిరూపాయలు దుర్వినియోగం చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిఅక్రమాలకు పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని మొదటి విడగొర్రెలు యూనిట్ల పలువురు లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 4న జగిత్యాల జిల్లాకు గొర్రెల పంపిణీ కార్యక్రమంలో అక్రమాలు జరగగా , వాహనాల ట్రాన్స్పోర్ట్ లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరగనుంది.

## ప్రభుత్వ నిషేధిత గంజాయి మొక్కలను సీజ్ చేసిన జగిత్యాల రూరల్ పోలీసులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ వంజారిపల్లి గ్రామానికి చెందిన మోతుకు రాజు తండ్రి పేరు గంగ మల్లు అను వ్యక్తి తన ఇంటి ప్రహరీ గోడ పక్కన ప్రభుత్వం నిషేధించిన గంజాయి చెట్లను పెట్టీ పెంచుతున్నాడు అనే సమాచారం మేరకు అక్కడకు వెల్లి పంచుల సమక్షంలో మోతుకు రాజు ఇంటి ముందు పెంచిన 04 గంజాయి చెట్లను జగిత్యాల రూరల్ పోలీసులు సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించిన డీసీబీ బ్యాంక్ జగిత్యాల శాఖ

- మెడికవర్ ఆసుపత్రి సిబ్బందిచే వైద్య శిభీరం ఏర్పాటు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

పట్టణంలోని దాదాపు 100 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించినట్లు డీసీబీ బ్యాంకు మేనేజర్ ఈగ రాజేశం తెలియజేశారు. మెడికోవర్ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యులు అందుబాటులో ఉన్నారని కొంత మందికి సాధారణ పరీక్షలు మరి కొంత మందికి ఇతర పరీక్షలు నిర్వహించి అవసరమైతే వైద్య రుగ్మతలు ఉన్నవారికి ఉచితంగా ఎలాంటి రుసుము లేకుండ పరీక్షల నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్బంగా మేనేజర్ ఈగ రాజేశం కు మెడికోవర్ ఆసుపత్రి సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రవేశపెట్టి బ్యాంకుల ద్వారా అందిస్తున్న బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కొడిమ్యాల బ్రాంచ్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన యూనియన్ బ్యాంక్ ఖాతాదారులు స్వయం సహాయక సంఘాల సభ్యులు కడారి అంజలి తండ్రి సంపత్ బ్యాంకు లింకేజీ ద్వారా 67 వేల రూపాయలు, శ్రీనిధి ద్వారా 75 వేల రూపాయలు రుణాలు తీసుకొని బ్యాంకు ప్రణాళిక ప్రకారం చెల్లిస్తూ అకస్మాత్తుగా మరణించడంతో సభ్యురాలికి సురక్ష బీమా పథకం వర్తించి తీసుకున్న రుణం మాఫీ కావడంతో అట్టి రుణాలను తిరిగి సభ్యురాలు యొక్క నామిని గా ఉన్న కుటుంబ సభ్యులైన తల్లికి శనివారం రోజున మేనేజర్ చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం ద్వారా ఇస్తున్న రుణాలు తీసుకొని లబ్ధి పొందాలని ఫైనాన్స్ ల ద్వారా ఇతర రుణాలు అందించే వారిని ఆశ్రయించవద్దని మేనేజర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి అధికారి గజానన్, సబ్ మేనేజర్ సందీప్ కుమార్, క్యాషియర్ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ వినయ్, గోల్డ్ అప్రైజర్ ముమ్మడి స్వామి, సంబంధిత గ్రూప్ వివోఏ ఉన్నారు.






## ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్ అనే గీతా కార్మికుడు శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. రోజువారి కుల వృత్తిలో భాగంగా ధర్మారం గ్రామానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్ కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కుచుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి చెట్టు పై నుండి జారి పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాధితున్ని చుట్టుపక్కల వారు గమనించి వెంటనే స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా వైద్యులు వైద్య పరీక్షలు చేసి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు చికిత్స నిమిత్తం తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్ ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్, జమ్మికుంట మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మారేపల్లి బిక్షపతి, బొంగోని వీరన్న గౌడ్ లు కోరారు.

## గంజాయితో పట్టుబడ్డ యువకుని అరెస్టు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండల కేంద్రములో గంజాయి అమ్మకానికి పూనుకున్న మాతంగి మనీష్ అనే యువకున్ని శనివారం అదుపులోకి తీసుకున్నట్లు సి ఐ మొగిలి తెలిపారు.మండలములోని చింతలకుంటపల్లె గ్రామానికి చెందిన మనీష్ కరీంనగర్ లోని వాటర్ ప్లాంట్ లో పని చేస్తు అక్కడ మత్తుకి అలవాటు పడినట్లు పేర్కొన్నారు.దొడ్డిదారిన డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో కరీంనగర్ లో ఒక వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. మండల కేంద్రములోని బతుకమ్మ తెప్ప వద్ద గంజాయి అమ్మ కానికి సిద్ధంగా ఉన్న మనీష్ ను అరెస్ట్ చేసి 110 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నిందుతున్ని కోర్టులో హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీనివాస్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని ప్రత్యక్ష ప్రసారంను వీక్షించిన రైతులు

ముత్తారం, ప్రభాతవార్త.



ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం వారణాసి నుంచి దేవ వ్యాప్తంగా పిఎం కిసాన్ 20 దఫా నిధులను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగం ప్రత్యక్ష ప్రసారాన్ని ముత్తారం మండలంలోని మైదంబండ, ఖమ్మంపల్లి రైతు వేదికల నుంచి మండలంలోని రైతులు పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అనూష, వ్యవసాయ విస్తరణ అధికారులు జి.హారిక, ఎస్.శ్రీలేఖ తదితరులున్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

## యూరియా చర్చకు రాకుండా హైదరాబాద్ పారిపోయిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గంలో రైతులకు యూరియా సరఫరా సరిపడ చేయడం లేదని ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బహిరంగ చర్చకు రాకుండా హైదరాబాద్ పారిపోయాడని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా మండిపడ్డారు. ఇటీవల కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ రైతులకు యూరియా సరఫరా లో జింక్ రెట్టింపు ధరకు కొనుగోలు చేస్తేనే పట్టాదారు పాస్ బుక్ కు ఒక బస్తా యూరియా ఇస్తున్నారని ప్రభుత్వం పై తీవ్రమైన ఆరోపణలు పత్రికాముఖంగా చేశారు. దీనికి స్పందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు యూరియా సరఫరా విషయంలో రైతులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా సరఫరా చేస్తున్నదని, తెలంగాణ ప్రభుత్వమని అలాగే జింకు కొనుగోలుకు ఏ ఒక్క రైతును కూడా ఇబ్బంది పెట్టడం లేదన్నారు. ఈ విషయం నిరూపించడానికి తాను బహిరంగ చర్చకు సిద్ధమని ఈనెల 2న కోరుట్ల మండలం ఐలాపూర్ రైతు వేదిక వద్దకు బహిరంగ చర్చకు రావాల్సిందిగా జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేసిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రైతు వేదిక వద్దకు బహిరంగ చర్చకు రాకుండా హైదరాబాద్ పారిపోయాడని కృష్ణ రావు అన్నారు. ఐలాపూర్ రైతు వేదిక వద్ద బహిరంగ చర్చ కోసం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ ఎమ్మెల్యే సంజయ్ చర్చకు రాకుండా వెళ్ళిపోయాడు. అనంతరం మాట్లాడుతూ జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పంట ప్రారంభమైన నాటి నుండి రైతులకు సరఫరా చేసినటువంటి యూరియా కంటే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 4అంతలఎక్కువ యూరియా సరఫరా చేసిందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం సరఫరా చేసిన యూరియా కంటే ఈరోజు వరకు రాష్ట్ర ప్రభుత్వం 2166 టన్నుల యూరియా అదనంగా సరఫరా చేసిందని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా సరఫరా చేయడంలో కోతవిధిస్తుందని అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టి తో రైతులకు సరిపడా యూరియా అందించిందని అన్నారు ఒక రాష్ట్ర ప్రభుత్వం సొంత బడ్జెట్ నుండి 21 వేల కోట్ల రూపాయల రైతు రుణాలను మాఫీ చేసింది భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్కటేనని అన్నారు దీంతోపాటు తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు రైతు భరోసా పథకం ద్వారా అందజేసిందని అన్నారు. రేషన్ కార్డులు అర్హులందరికీ పంపిణీ చేస్తున్నామని దీంతో పాటు ధనవంతుడు బీదవాడు అనే తేడా లేకుండా ధనవంతుడితో సమానంగా బీదవాడు భోజనం చేయాలని ఉద్దేశంతో భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమన్నారు. రేషన్ కార్డు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ పథకం కింద చేర్చిందని ఈ పథకాన్ని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నదన్నారు. దీంతో బెంబేలెత్తిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేసి పబ్బం గడుపుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ఏమాత్రం అవగాహన ఎమ్మెల్యే సంజయ్ కి లేదని, నెలలో మూడు వారాలు హైదరాబాదులోనే ఉంటాడని కేవలం ఒక్క వారం రోజులు నియోజకవర్గం లో ఉంటాడన్నారు. ఆ వారం రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసి తెల్లవారితే హైదరాబాదు చేరుతాడన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం లోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసిలు,మాజీ మండల పరిషత్ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసీలు,మాజీ సర్పంచులు, రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025–26 ఈ విద్యా సంవత్సరం గడి పాఠశాల విద్యార్థుల సంఖ్య మొత్తం 250 మంది విద్యార్థులు ఉండడం గర్వ కారణమన్నారు. గడి పాఠశాలలో నాణ్యమైన విద్య, మంచి క్రమశిక్షణ అందించే మానవీయ విలువలతో కూడిన ఉపాధ్యాయ బృందం ఉండడం, తల్లిదండ్రుల విశ్వాసంతోనే, సహకారంతో ఈ విజయాన్ని సాధించగలిగామన్నారు. ఈ ఏడాది ప్రగతిపథంలో ముందుకు సాగుతున్న మా పాఠశాలలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగవుతాయనే నమ్మకంతో నూతన విద్యార్థులు పెద్ద ఎత్తున పాఠశాలకు వచ్చి చేరుతున్నారని, అడుగుపెడుతున్నారన్నారు. అనంతరం 250 ఆకారంలో విద్యార్థులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలోని త్రిశక్తి మాత ఆలయంలో లక్ష గాజుల అర్చన

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా లక్ష గాజుల అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం లక్ష గాజుల అర్చన నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం లక్ష గాజుల అర్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసమని, లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ తిథిలతో కూడా సంబంధం



లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, సభ్యులు గాజుల రమేష్, కరెంటు విజయ్, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ముల్క గంగాధర్ ఆలయ అర్చకులు శివ తదితరులు పాల్గొన్నారు.

## గడి బురుజు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

### -అఖిల పక్ష పార్టీలు ప్రజా సంఘాల తీర్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని కోట,గడి బురుజుల యొక్క గ్రామ కుంటకు చెందిన భూములను, భూ కబ్జాల నుండి కాపాడాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. శనివారం కోరుట్ల డివిజన్ లోని సి. ప్రభాకర్ భవనంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలోని సమావేశం సుతారి రాములు అధ్యక్షతన జరిగింది..ఈ సందర్భంగా ప్రజా సంఘాలు నాయకులు మాట్లాడుతూ గడి బురుజు ఆబాది స్థలం 321 గుంటల స్థలాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం గతంలో మునిసిపల్ కౌన్సిలర్ తీర్మానం ప్రకారం కూరగాయల మార్కెట్ కు లేదా మున్సిపల్ పార్కులకు కేటాయించాలని తీర్మానం ఇచ్చారన్నారు. గతంలో గడి బురుజుల చుట్టూ 300 మీటర్ స్థలాన్ని వదిలి పెట్టి , ఇంటి నిర్మాణానికి చేపట్టాలని నిబంధన బలపరచడమైనదని, ఈ నిబంధనలను యధావిధిగా కొనసాగించాలని తీర్మానించామన్నారు. ఇట్టి తీర్మానాన్ని జిల్లా కలెక్టర్, పార్లమెంట్ సభ్యుడు అరవింద్, శాసనసభ్యుడు సంజయ్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి సభ్యులు జువ్వాడి నర్సింగరావులు దృష్టి సారించి వెంటనే ప్రభుత్వం పరంగా తగు చర్యలు తీసుకొని ఆ గ్రామ కంఠస్థల భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తీర్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు చెన్న విశ్వనాథం, జి. తిరుపతి నాయక్, చింత భూమేశ్వర్, వేగ్యారపు మురళి, అన్వర్ , గజ్జెలి రాజ గణేష్, ముజాయిత్, మహిపాల్ నాయక్, మోలానా, రామీల రాంబాబు, కుంచం శంకర్, ఎల్ల పోశయ్య, భూపల్లి నగేష్ లు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజల మధ్య చిచ్చుపెట్టడమే ఈ నాన్‌లోకల్ నాయకుల ఎజెండా

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



సవాళ్ల పేరుతో కలిసి ఉన్న కోరుట్ల నియోజకవర్గ ప్రజల మధ్య చిచ్చుపెట్టడమే ఈ నాన్‌లోకల్ నాయకుల ఎజెండా అని టిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో యూరియా పై చర్చ వేదిక ఏర్పాటు చేసి పోలీసులతో



అక్రమ అరెస్టులు చేయించడం ఏంటని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు రాజకీయం చేయలేమని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధైర్యంగా పోరాడుతు న్నామన్నారు. మా కార్యకర్తలను తట్టుకునే స్థాయి లేదన్నారు.సవాల్ చేసి పోలీసులను అడ్డు పెట్టుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు దిశ నిర్దేశం చేసిన దావ వసంత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలు గొల్లపల్లి వంజర పల్లి గ్రామాల్లో గల హనుమాన్ ఆలయాలను శనివారం రోజున జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ దర్శించుకున్నారు అనంతరం నర్సింగాపూర్ వంజరపల్లి వెల్దుర్తి గొల్లపల్లి తిమ్మాపూర్ జాబితాపూర్ గ్రామాల ముఖ్య కార్యకర్తలతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని అన్నారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూడా సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు బిఆర్ఎస్ సైనికులందరూ సమన్వయంతో పని చేసి ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురువేయాలని అన్నారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ రావు పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ లు రజిత గంగాధర్



బుర్ర ప్రవీణ్ గౌడ్ బి ఆర్ ఎస్ నాయకులు కమలాకర్ రావు మల్లేష్ గౌడ్ చిత్తారి శ్రీనివాస్ గంగారెడ్డి శ్రీనివాస్ మహేష్ రవి ధర్మయ్య దశరథం గంగమల్లు రామ కిషన్ విజయ్ మహేష్ గౌడ్ జలంధర్ రాజు హరీష్ అది రెడ్డి మహేష్ మధు లక్ష్మణ్ అనిల్ సురేష్ గంగారెడ్డి లక్ష్మీ ్ర రాజం మల్లయ్య తిరుపతి ప్రశాంత్ వెంకటేష్ రాజు గంగాధర్ వినోద్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మహిళా సమాఖ్యలు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత మండల సమాఖ్య ప్రతినిధులపై ఉందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ అన్నారు జిల్లా సమాఖ్య కార్యాలయ సమావేశ మందిరం లో జిల్లా సమాఖ్య సమావేశం లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అట్టి సంక్షేమ పథకాలు పేద మహిళలకు అందేలా కృషి చేయాలనీ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా లభిస్తున్న వివిధ ఆదాయభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయించి వారి ఆర్థిక స్థితి గతులను మెరుగు పరిచేలా కృషి చేయాల్సిన బాధ్యత మండల సమాఖ్యలదని అట్టి బాధ్యతలు అమలు పరిచేలా పర్యవేక్షణ జిల్లా సమాఖ్య కృషి చేయాలనీ అలాగే ప్రభుత్వ హాస్టల్స్ కి కాస్మోటిక్స్ సరఫరా మహిళా సంఘాల వారు సప్లయ్ చేయడానికి సెర్ప్ నుండి ఆదేశాలు వచ్చాయని సంబంధిత మండలాల నుండి ప్రపోజల్స్ లాగిన్ లో ఎంట్రీ చేయాలని రాబోవు సీజన్ లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలు పెంచేలా చేయడం జరుగుతుందని జిల్లా సమాఖ్య క్యాంటిన్ ని ఇంకా ఆధునిక హంగులు చేసేలా చూడాలని ఉల్లాస్ సర్వే పూర్తి చేయాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు రెండో జత త్వరిత గతిన కుట్టి ఇవ్వాలని అన్నారు జిల్లా సెర్ప్ ఎపీడీ సునీత మాట్లాడుతు మండల గ్రామ సమాఖ్య లు స్వశక్తి సంఘాల పుస్తకాల నిర్వహణ ఆర్థిక లావాదేవీల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని బ్యాంకు లింకేజి స్త్రీనిధి రుణాలు టార్గెట్ ప్రకారం సిబ్బంది తో పూర్తి చేయించాలని మండల సమాఖ్య ఓబీ సభ్యుల గ్రామ సమాఖ్యలు స్వశక్తి సంఘాల నిర్వహణ పూర్తి స్థాయిలో సక్రమంగా నిర్వహించేలా ఉండాలని ఖచ్చితంగా సమావేశం లో తీర్మానం చేసి ఉండాలని అన్నారు ఇంకా ఫామ్ నాన్ ఫామ్ సంస్థగత నిర్మాణం మార్కెటింగ్ డ్రెస్ లు కుట్టుట ఇంకా పలు సెర్ప్ కార్యక్రమాల గూర్చి సభ్యులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలోజిల్లా డి.పి.యం.లు విజయ భారతి నారాయణ రమేష్ నాగేశ్వర్ రావు స్త్రీనిధి ఆర్. యం. రాం నారాయణ జిల్లా ఎపియంలు కే.చక్రవర్తి,ఆర్. త్రివేణి వి. గంగాధర్ ఏ. శ్రీనివాస్ యం. డి. అహ్మద్ హుస్సేన్ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి. సరోజన ప్రధాన కార్యదర్శి ఎన్. ఆమనీ కోశాధికారి సి. హెచ్. హరిత జెడ్ ఎస్ అసిస్టెంట్ భాగ్య లక్ష్మి ్ర 18 మండలాల మండల సమాఖ్యల అధ్యక్షురాళ్ల తదితరులు పాల్గొన్నారు

# వృద్ధుల వికలాంగుల మహాగర్జనకు మద్దతు తెలిపిన బేడ బుడజంగాల నాయకులు

జగిత్యాల టౌన్ ,ప్రభాత వార్త :



జగిత్యాల పట్టనం లోనీ బేడా బుడగ జంగాల కాలనీలో సంఘం పెద్దలు తిరుమాలయ్య సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన వికలాంగుల6000, చేయూత పెన్షన్ దారుల 4000 పెన్షన్,ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 ఏళ్ల గడుస్తున్న అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఆగస్టు 6న జగిత్యాల వికలాంగుల చేయూత పెన్షన్ దార్ల మహా గర్జన సన్నహాక సదస్సుకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా మద్దతు తెలిపిన బేడ బుడగ జంగాల సంఘాల నాయకులు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు, నియోజకవర్గ కో ఇంచార్జి, పొడేటి సునీల్ బేడ బుడగ జంగాల నాయకులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గల అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లులను ఉద్దేశించి అంగన్వాడి టీచర్ స్వప్న మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించాలని తద్వారా పుట్టిన బిడ్డకు జీవితానికి సరిపడా వ్యాధి నిరోధక శక్తి లభిస్తుం దని అన్నారు. తల్లి పాలలో నీటి శాతం ఉంటుందని కాబట్టి ఆరు నెలలు నిండే వరకు బిడ్డకు ఎలాంటి ద్రవపదార్థాలు, ఘనపదార్థాలు ఇవ్వకూడదని ఆరు నెలలు నిండిన తర్వాతనే బిడ్డకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో హెల్పర్ కౌసల్య, ఏఎన్ఎం రాధా, ఆశ కార్యకర్తలు జీవ, యేసులత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# మెడికవర్ ఆసుపత్రి సిబ్బందిచే వైద్య శిబిరం ఏర్పాటు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

పట్టణంలోని దాదాపు 100 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించినట్లు డీసీబీ బ్యాంకు మేనేజర్ ఈగ రాజేశం తెలియజేశారు. మెడికోవర్ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యులు అందుబాటులో ఉన్నారని కొంత మందికి సాధారణ పరీక్షలు మరి కొంత మందికి ఇతర పరీక్షలు నిర్వహించి అవసరమైతే వైద్య రుగ్మతలు ఉన్నవారికి ఉచితంగా ఎలాంటి రుసుము లేకుండ పరీక్షల నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ ఈగ రాజేశం కు మెడికోవర్ ఆసుపత్రి సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# జగిత్యాల వార్త

# తల్లిపాలు అమృతం లాంటివి

-ఐసిడియస్ సూపర్వైజర్ కవిత రాణి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు త్రాగించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కవితా రాణి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శనివారం జగిత్యాల పట్టణంలోని కాపు వాడ, చిలుక వాడ అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కవితా రాణి మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలను ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు ఒకటి నుండి ఏడు వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పుట్టిన గంటలోపే ముర్రు పాలు త్రాగించడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాలు వ్యాక్సిన్ లాగా పనిచేస్తాయన్నారు. బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు కేవలం తల్లిపాలే త్రాగించాలని, ఆరు నెలలు తరువాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారాన్ని అందించాలని సూచించారు. గర్భిణిగా ఉన్నప్పటినుండి తల్లి పోషకాహారాన్ని తీసుకోవాలని పాలు, గుడ్లు, పండ్లు, ఆకుకూరలు,పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు రోజువారి ఆహారంలో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దయావతి, పవిత్ర ఏఎన్ఎం శిరీష, ఆశ లావణ్య, స్వరూప, తల్లులు పాల్గొన్నారు.

# ఉర్దూ భాషపై శ్రద్ధ చూపండి

-జిల్లా విద్యాధికారి రాము

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్యార్థులకు ఉర్దూ భాష ప్రాముఖ్యతను తెలియజేసి ఉర్దూ భాష పై శ్రద్ధ చూపే విధంగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి రాము సూచన చేశారు. శనివారం స్థానిక రూబీ ఫంక్షన్ హాల్లో జరిగిన గవర్నమెంట్ హై స్కూల్ కాజీపుర(ఉర్దూ మీడియం) గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎంఎ రహీం పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా వ హాజరైె వారు మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ నిర్వహించే పోటీ పరీక్ష లలో ఉర్దూ సబ్జెక్ట్ ఆప్షనల్ గా ఉన్నందున విద్యార్థులకు చిన్న వయసు నుండి ఉర్దూ భాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని వారి కోరారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత బ్యాక్ లాగ్ ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టల నియామకానికి నోటిఫికేషన్ ఇవ్వలేదని ఇప్పుడు ప్రత్యేక రిక్రూట్మెంట్ ద్వారా దాదాపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 400 బ్యాక్ లాగ్ ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను ప్రత్యేక రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలని వారు కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాలకు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని వారు కోరారు అనంతరం రహీం గారు క్రమశిక్షణ మరియు అంకితభావంతో పనిచేసే వ్యక్తి అని వక్తలు కొనియాడారు ఈ సందర్భంగా రహీం గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సమ్ముద్దీన్ జమైతే ఇస్లామీ హిందూ అధ్యక్షులు సోయబుహూలక్ పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు వాజిద్ సైఫుద్దీన్ యూసుఫ్ అలీ తస్లీమ్ భాష ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు ప్రారంభం

మెట్‌పల్లి అర్బన్, ప్రభుత్వ వార్త :

మినీ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పోటీలను ఘనంగా ప్రారంభించిన జిల్లా అథెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంగుల శ్రీధర్ అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండి చిన్నచిన్న ఆటలతో. అథ్లెటిక్స్ వైపు దృష్టి సారించాలని , క్రీడల వలన విద్యార్థులకు స్నేహభావం ఏర్పడుతుందని, మానసిక ఉల్లాసంతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తల్లిదండ్రులు కూడా ఆలోచించి తమ పిల్లల్ని క్రీడాకారుల తీర్చిదిద్దడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ చిన్నారి బాలబాలికలకు అండర్ 8/10/12/14/16/18/20/ సంవత్సరాల నుండి మెన్ అండ్, ఉమెన్ వీరికి 60 మీటర్ల పరుగు పందెం, స్టాండింగ్ బ్రాడ్ జంప్, లాంగ్ జంప్, కిడ్స్ జావిలిన్ త్రో మరియు జావిలిన్ త్రో దాదాపు 32వీ మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి జనగామలో



జరిగే పోటీలకు 20 మందిని ఎంపిక చేయడం జరిగిందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు గజెల్లి రాందాస్, క్రీడా ఉపాధ్యాయులు రాజు మరిపెల్లి కార్తిక్. వేణు, సింధుజ, లతా, భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఐలాపూర్ వెళ్తున్న బిఆర్ఎస్ నాయకుల అరెస్టు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

ఐలాపూర్ వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను శనివారం అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు యూరియా కొరత గురించి కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడిన మాటలకు బదులుగా కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అయిలాపూర్ రైతు వేదిక దగ్గరికి వస్తే చర్చిద్దాం అని విసిరిన సవాలును స్వీకరించిన మెట్ పల్లి బి ఆర్ ఎస్ నాయకులు ఆకుల ప్రవీణ్, పీసు తిరుపతి రెడ్డి, మొరపు తేజ, పింజరి హరీష్, శ్యామ్ లను అయిలాపూర్ కు తరలి వెళ్తుండగా వారిని పట్టణ శివారు వట్టివాగు వద్ద మెట్ పల్లి పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టులు చేసి స్టేషన్ కు తరలించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మపురి మండల్ తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్త జువ్వాడి కృష్ణారావు యూరియా కొరత గురించి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడిన మాటలకు ఐలాపూర్ రైతు వేదిక దగ్గరికి వస్తే చర్చిద్దామని విసిరిన సవాలకు నీ స్థాయికి సంజయ్ ఎందుకు మా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సరిపోతారు అని శనివారం నియోజకవర్గ నలుమూలల నుండి బయలుదేరిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను పెద్ద సంఖ్యలో వస్తున్నారని తెలిసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని అడ్డం పెట్టుకొని పోలీస్ యంత్రాంగాన్ని వాడుకొని ఎక్కడి అక్కడ అక్రమ అరెస్టులు చేయించినారు. ఇంత భయపడే సవాల్ విసిరినప్పుడు ఎవరు వస్తే ఏంటి ఎదుర్కోవాలి కదా అయినా మీరు ఇప్పటికీ ఏటువంటి పదవి చేయని వారికి ప్రజాక్షేత్రంలోనే లేరు కోరుట్ల నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటికీ ఐదు సార్లు పోటీ చేస్తే కూడా మిమ్మల్ని ప్రజలు ఆదరించాను కూడా ఆదరించలేదు మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేసి ప్రజలు ఎన్నుకోబడిన మా ఎమ్మెల్యే సంజయ్ మీదన మీరు సవాలు విసరడం ఆలోచించడానికి విషయం ఇకనైనా యూరియా కొరతను ఒప్పుకొని రైతులకు యూరియా అందే విధంగా కృషిచేసి రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ కూడా చేయించే విధంగా ప్రభుత్వం పై మాతోపాటు ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.

## పశు వ్యాధుల నివారణకు చర్యలు

**- మండల పశువైద్యాధికారి మనీషా**

మెట్ పల్లి, ప్రభాతవార్త:

వర్షాకాలంలో పశువుల వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా గొర్రెలకు టీకాలు వేయడం జరుగుతుందని మండల పశువైద్యాధికారి డాక్టర్ మనీషా అన్నారు. మండలంలోని వెల్లుల్ల గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో శనివారం ఉచితంగా గొర్రెలకు బ్లూటంగ్/ నీలి నాలుక /నోటివాపు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా మాట్లాడుతూ..గొర్రెలకు ఆర్బీ వైరస్ వల్ల వచ్చే వ్యాధి, ఇది వర్షాకాలంలో (బ్లూ టంగ్)వచ్చే అవకాశాలు ఎక్కువ ఉంటుందని తెలిపారు. ఈవ్యాది గొర్రెల పోషకులకు తీవ్ర నష్టాన్ని కలుగజేసే అవకాశం ఉందని, వ్యాధి లక్షణాలు 107.5 ఫారెన్ హీట్ వరకు జ్వరం, గొర్రె ముఖంతో పాటు పెదాలు, ముక్కు, దవడ, కనురెప్పలు, నాలుక వాపు వచ్చి ఉబ్బినట్లుగా కనిపిస్తాయన్నారు. నోటి లోపలి భాగంలో పుండ్లు పడడం, శ్లేషం పొర ఊడిపోయి ఎరుపెక్కడం, నోటి నుంచి సొల్లు కారడం, ముక్కు నుంచి స్రావాలు, నోటి లోపల పుండ్లుగా ఏర్పడి రక్త ప్రసరణ తగ్గి నాలుక నీలివర్ణంలోకి మార్నడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కాలి గిట్టలపై భాగం కరోనరీ బ్యాండ్ ఇన్ఫ్లమేషన్ వల్ల జీవాలు కుంటడం, సూడి జీవాలకు గర్భస్రావం అయ్యే ప్రమాదం



ఉందన్నారు. ఈవ్యాధి సోకితే గొర్రెల మందలోని 70 శాతం జీవాలకు వ్యాప్తి చెందినా.. పదుల సంఖ్యలో మరణాలు చోటు చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నివారణకు చికిత్స..వ్యాధి లక్షణాలను బట్టి జ్వరం, నొప్పులు, కుంటడం ఎక్కువగా ఉంటే యాంటీ పైరటిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ మందులు, నోటి పుండ్లు, వాపులు తగ్గించడానికి డైయూరిటిక్ మందులు, ముఖ భాగాలను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రంచేయాలి. నివారణ చర్యలువ్యాధి నివారణకు అవసరమైన టీకాలు పశువైద్య శాలలో అందు బాటులో ఉన్నాయన్నారు. వ్యాధి కారకమైన క్యులికాయిడ్ కీటకాల బారిన జీవాలు పడకుండా చీకటి పడేకంటే ముందుగానే ఇళ్లకు తీసుకురావాలని, జూన్, జూలై నెలల్లో ముందస్తుగా టీకా వేయించాలని పశువైద్యాధికారి మనీషా సూచించారు. ఈకార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవం

మెట్ పల్లి, ప్రభాతవార్త:

తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్వాడీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా షెడ్యూల్ ప్రకారం గవర్నమెంట్ హాస్పిటల్, ప్రైవేటు హాస్పిటల్ లను సందర్శించి, అప్పుడే పుట్టిన శిశువుకు పాలు పట్టే విధానం, బిడ్డకు వెచ్చదనం కల్పించడం, ముర్రుపాల ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, బిడ్డకు పాలు పట్టడం ద్వారా తల్లికి కలిగే లాభాలను అంగన్వాడీ టీచర్లు వివరించారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రికి సూపరింటెండెంట్ సాజిద్ అహ్మద్, అంగన్వాడీ సూపర్వైజర్ షమ్మీ సుల్తాన, అంగన్వాడి టీచర్లు దీప, భూలక్ష్మీ మ్మ, సరోజ, రాధిక, శ్రీలత, లక్ష్మీ మ్మ, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## విద్యార్థులు అడవుల ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

**-ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మాకర్ రావు**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



విద్యార్థులు అడవుల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మాకర్ రావు అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులచే వేప, కానుగ, చింత, నేరేడు, కుంకుడు విత్తనాలు చే విత్తన బంతులు సీడ్ బాల్స్ తయారు చేశారు. తయారుచేసిన సీడ్ బాల్స్ ను ఫారెస్ట్ అధికారుల సమక్షంలో విద్యార్థుల చేత స్థానిక కొండ ప్రాంతంలో, అటవీ భూములలో విద్యార్థులు వెదజల్లారు. ఫారెస్ట్ అధికారులు విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత చెట్ల వలన ఉపయోగాలను వివరించారు. సీడ్ బాల్స్ తయారు చేయించిన పాఠశాల ఉపాధ్యాయులను ఫారెస్ట్ అధికారులు అభినందించారు. అడవి ప్రాంతంలో ప్రత్యక్ష అనుభూతిని విద్యార్థులు పొందారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ చైతన్య శ్రీ, బీట్ అధికారి మధుసూదన్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మ్మ, ఉపాధ్యాయులు వేణుగోపాల్, నరేష్, అశోక్, స్వామి, రాజేంద్రప్రసాద్, భూలక్ష్మి మ్మ, సుమతి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘ భవనానికి నిధులు మంజూరు చేయించాలి

**-మున్నూరు కాపు సంఘం సభ్యులు**

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



మున్నూరు కాపు సంఘ భవనానికి నిధులు మంజూరు చేయించాలి బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు ను కలిసిన మెట్ పల్లి మున్నూరు కాపు సంఘ సభ్యులు కలిసి ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల నుండి మున్నూరు కాపు యొక్క సంఘం భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించే విధంగా సహకరించాలని బిజెపి రాష్ట్ర నాయకులు రఘు ను కోరారు. అనంతరం రఘు మాట్లాడుతూ సంఘభవనాలకు ఎంపీ అరవింద్ దృష్టికి తీసుకువెళ్లి నిధులు తప్పకుండా మంజూరు చేయిస్తానీ సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ జిల్లా నాయకులు చింతల శ్రీకర్ గౌడ్, మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాల్వట్ నిర్మాణం... దారి మళ్లింపు

ఎస్సై ప్రశాంత్ రెడ్డి

ప్రభాతవార్త కొనరావుపేట:

కోనరావుపేట మండలం కేంద్రానికి వెళ్లే ప్రధాన రోడ్డుపై కాజ్వే నిర్మాణం చేపడుతున్నారని మండల ప్రజలు సహకరించి నిమ్మ పెల్లి ఎక్స్ రోడ్డు నుండి పెంటి వాగు మీదుగా మండల కేంద్రానికి వెళ్లాలని కొనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు ఈ నిర్మాణం పూర్తయ్యే వరకు మండల కేంద్రానికి వచ్చే వారు జాగ్రత్తగా రావాలని ద్విచక్ర వాహనదారులు అతివేగంగా రావద్దని నెమ్మదిగా రావాలని రోడ్డుపైన సూచిక బోర్డులు అమర్చామని వాటిని అనుసరించి రావాలని కాజ్వే నిర్మాణం చేపట్టే వరకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు

## ఆయిల్ పామ్ పంట సాగుకు పటిష్ట చర్యలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు పటిష్ట చర్యలు తీసుకుని పక్కా ప్రణాళిక ప్రకారం లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం 2025 26లో ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు అవగాహన సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పెంచేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆయిల్ పామ్ మొక్కలు సరఫరా చేసేందుకు ప్రీ యూనిక్యూ



ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కేటాయించిందని తెలిపారు. ఆయిల్ పామ్ నర్సరీని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్ద బోనాల వద్ద రెండు ఎకరాల్లో ఏడాది వయసు ఉన్న మొక్కలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. నీటి పారుదల సౌకర్యం ఉన్న రైతులకు మొక్కలు అందిస్తామని పేర్కొన్నారు

# సిరిసిల్ల వార్త

## వెనుకబడిన తరగతుల జిల్లా అధికారిని కలిసిన జిల్లా మత్స్య సంఘం డైరెక్టర్.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.రాజన్న సిరిసిల్ల జిల్లా వెనుకబడిన తరగతుల అధికారిగా అదనపు ( ఇంచార్జ్ )బాధ్యతలు స్వీకరించిన సౌజన్య ను జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ కూనవేని పరశురాంమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మత్స్య సహకార సంఘం డైరెక్టర్ పరశురాం కు జిల్లా అధికారి కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలంలోని తాడూరు,మండే పల్లి గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా మోదీ గిఫ్ట్ గా పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.బిజెపితోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్,ప్రధానోపాధ్యాయులు బూర రవీందర్, కూనబోయిన వేణు,మండల ప్రధాన కార్యదర్శి లు ఇటికల రాజు, కోస్నీ వినయ్ యాదవ్,ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్,బూత్ అధ్యక్షులు బోల్గాం భాస్కర్ గౌడ్,ఎల్లయ్య ,రాజు,గోనెపల్లి శ్రీనివాస్ రెడ్డి గుర్రం రంజిత్ గౌడ్,రెడ్డిమల్ల సుందర్,కోత్వాల వామన్,నగునూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

## రక్షక భట నిలయాన్ని సందర్శించిన విద్యార్థులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కేరళ ఆదర్శ పాఠశాల విద్యార్థులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శించారు.విద్యార్థుల అభ్యాసన కార్యాచరణలో భాగంగా సందర్శించిన విద్యార్థులకు పోలీసు శాఖ విధులు,సేవల గురించి అధికారులు వివరించారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ రావు విద్యార్థులకు వివిధ జాగ్రత్తలపై, అనుమానాస్పద వ్యక్తుల నుండి భద్రత, హెల్ప్‌లైన్ నంబర్లు తదితర అంశాలపై విలువైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్, ఉపాధ్యాయులు బిన్సీ, లావణ్య, థెరెస్సా,లావణ్య, పోలీస్ సిబ్బంది ఫసివోద్దీన్, శ్రీనివాస్,బాల్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## దళిత సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్తారాజన్న

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో లహరి ఫంక్షన్!! హాల్లో దళిత సంఘాలు ఆధ్వర్యంలో జర్నలిస్టుపై బీఎన్ఎస్ సెక్షన్!! 163 యాక్ట్ అమలు చేస్తూ నిషేదాన్ని అమలు చేయడాన్ని నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వ తీరును జిల్లా అధికారుల తీరును ఖండించారు. వెంటనే నిషేదాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు

వీర్నపల్లి ప్రభాత వార్త:



వీర్నపల్లి మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య సిబ్బంది మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, కాస్తుర్బా పాఠశాలలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశానుసారం శనివారం రోజు బాలభవిత ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాగంగా మోడల్ స్కూల్ లో గల విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైరల్ ఫీవర్,సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలతోపాటు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇందులో బాగంగానే ప్రతి విద్యార్థికి కి ఆరోగ్య సంరక్షణ కార్డు కూడా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి బాలకృష్ణ,స్నేహ, సూపర్వైజర్ ఇంద్ర,ఏ ఎన్ ఎం సుజాత,కీర్తి, మంజుల, ఇంద్ర, ఆశాలు చంద్రకళ, స్రవంతి పాల్గొన్నారు

## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద శనివారం రోజు కేంద్ర ప్రభుత్వం దేశ రైతాంగానికి పంట పెట్టుబడి సాయం క్రింద ఇవ్వవలసిన 2 వేల రూపాయలు శనివారం రోజు 20 వ విడుత నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసినందున భారతీయ జనతా పార్టీ వీర్నపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిట్ల నాగరాజు, మడుగుల లింబద్రి, బండారి మహేష్, బానోత్ శ్రీనివాస్, బోడ వెంకట్ తౌట్ అశోక్, రాజేశం దితరులు ఉన్నారు

## ఖాళీ ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట మోడల్ స్కూల్ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు, ఇంటర్ మొదటి సంవత్సరం లో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశం పొందడానికి సోమవారం స్పాట్ అడ్మిషన్స్ సౌకర్యం కల్పించబడినట్లు ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. ఆసక్తి గల వారు స్పాట్ అడ్మిషన్ రోజు పాఠశాలలో సంప్రదించి స్పాట్ అడ్మిషన్స్ పొందవచ్చని వివరించారు. ఇట్టి అవకాశాన్ని మండల పరిధిలోని అన్ని గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆదర్శ పాఠశాలలో సీట్ల భర్తీకి ఆహ్వానం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని రహీం ఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీకి విద్యార్థులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ శనివారం పేర్కొన్నారు.202526 కు గాను 6,7,8,10 తరగతులలో మరియు ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 7 వ తేదీ వరకు పాఠశాల కార్యాలయములో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## గురుకుల విద్యార్థుల క్షేత్ర పర్యటన

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని గురుకుల పాఠశాల విద్యార్థులు శనివారం క్షేత్ర స్థాయి పర్యటన చేశారు.గురుకుల పాఠశాలల రాష్ట్ర ప్రిన్సిపల్ అలుగు వర్షిని తీసుకున్న ఈట్ రైట్ అనే వినూత్న కార్య క్రమములో భాగంగా విద్యార్థులు పొలం బాట పట్టారు. పిల్లలకు పోషకాహారం గురించి అవగాహన కల్పించడానికి మరియు దాని వలన చేకూరే ప్రయోజనాలను వివరించడానికి క్షేత్ర పర్యటన చేయడం జరిగిందన్నారు.పిల్లలకు వారు తినే ఆహారం ఎలా ఉత్పత్తి చేయబడుతుంది మరియు అది తమ వరకు చేరే దశలో ఎన్ని మార్పులు చెందుతాయే అనేది వివరించామని సిబ్బంది పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తస్లీమా, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ప్రోడక్ట్ రైతులచే ఆవిష్కరణ

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కేడీసీఎంఎస్ ఫర్టిలైజర్ షాప్ ఆవరణలో సల్ఫర్ మిల్స్ లిమిటెడ్ వారి నూతన పురుగుమందు వామోస్ ఎస్ ను రైతులతో కలిసి కంపెనీ నిర్వాహకులు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిలో మోగి పురుగు నివారణకై ఈ మందు అద్భుతంగా పనిచేస్తుంది కంపెనీ నిర్వాహకులు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు,కేడీసీఎంఎస్ షాప్ యజమాని కూర ప్రణయ్,కంపెనీ ప్రతినిధులు పాశం రాజిరెడ్డి,చందు తదితరులు పాల్గొన్నారు..

## ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్‌లో ఆధార్ సవరణ

**నూతన ఆధార్ కార్డు కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్ ఆవరణలో ఆధార్ సవరణ, నూతన ఆధార్ కార్డు కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ , ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో చేయడానికి 100 రూపాయల రుసుం, డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్,అడ్రస్,మొబైల్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్, పేరు, 50 రూపాయల రుసుము చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డు లో సవరణలు లేదా కొత్త ఆధార్ కార్డు దరఖాస్తు కొరకు తమ ఒరిజినల్ ధృవ పత్రములు తప్పనిసరిగా తీసుకొని రావాలని, కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసే ఆధార్ సవరణ, నూతన ఆధార్ కార్డును ప్రజలు, ఉద్యోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వార్త కథనానికి స్పందనకు వందనం

**జూలపల్లి,ప్రభాతవార్త:**



శుక్రవారం వార్తపత్రిక లో ప్రచురితమైన వాహనదారుల రాకపోకలకు అంతరాయం అనే కథనానికి స్పందించి గ్రామపంచాయతీ సిబ్బంది రోడ్డు కిరివైపులా ఉన్న ముళ్ళపొదలు,పిచ్చి మొక్కలను తొలగించారు.పిచ్చి మొక్కలను తొలగించడంతో గ్రామస్తులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థిని

**సుల్తానాబాద్,ప్రభాతవార్త:**



రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు పాఠశాల యజమాన్యం పేర్కొంది. జిల్లా స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జులై 19న రామగుండంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో 14 సంవత్సరాల బాలికల విభాగంలో శ్రీనిధి 60 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయింది. రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థినిని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఎంపికైన విద్యార్థిని ఈనెల 3వ తేదీన హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్లో అడ్మిషన్ కొరకు 5 న స్పాట్ కౌన్సెలింగ్

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:**

సుల్తానాబాద్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ మీడియట్ 2025 - 2026 మొదటి విద్యా సంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో మిగిలిన ఖాళీలను భర్తీ చేయడం కోసం ఈ నెల 5వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ రావు ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు తమ అన్ని సర్టిఫికెట్లతో ఈ నెల 5 న ఉదయం 9 గంటలకు గురుకుల జూనియర్ కళాశాలలో హాజరుకావాలనీ సూచించారు. అడ్మిషన్లన్నీ రిజర్వేషన్ ప్రకారం, పదవ తరగతిలో వచ్చిన మార్కుల ప్రాతిపదికన కేటాయించబడతాయనీ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకునే విద్యార్థుల అర్హత లు మార్చి 2025 సంవత్సరంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో ఒకే ప్రయత్నంలో ఉత్తీర్ణులై ఉండాలి, పదవ తరగతి తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులు కూడా ఇంగ్లీష్ మీడియం కళాశాలల్లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు చేసుకొనే విద్యార్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో ఏడాదికి రూ. 2 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ. 1లక్ష 50 వేలు మించకూడదనీ అన్నారు. విద్యార్థుల వయస్సు 2025 ఆగస్టు 31 నాటికి 17 సంవత్సరాలు మించకూడదన్నారు. ఈ విషయంలో ఎస్సీ విద్యార్థులందరికీ ఒక సంవత్సరం సడలింపు ఇవ్వబడుతుందనీ పేర్కొన్నారు.

## మంత్రికి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ల వినతి

**మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాంకిడి శ్రీహరి ముదిరాజ్‌ను శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో గల మంత్రి కార్యాలయంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా 2డెరెక్టర్లు శనివారం కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. మత్స్య కారుల సమస్యలను పరిష్కరించాలని ఈ వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ గత ఏడాది నాసిరకం ఉండడంత్తో చేప పిల్లలను చాలా ఆలస్యంగా ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎవరు తీసుకోకుండా వెనుకకు పంపించడం జరిగిందన్నారు. ఈ ఏడాది అయిన నాణ్యమైన పెద్ద చేప పిల్లలను సరైన సమయంలో అందించాలని అన్నారు. అలాగే మత్స్యకారులకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో పలు నూతన పథకాలను ప్రవేశ పెట్టి మత్స్యకారులకు తోడుగా ఉండాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. గత యేడాది లాగా జరిగిన తప్పులు ఈసారి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుం టానని హామీ ఇచ్చారన్నారు. మత్స్య కార్మికులకు కొత్త పథకాలు పెట్టి ప్రోత్స హిస్తామని హామీ ఇవ్వడం శుభ పరిమాణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా 2డెరెక్టర్లు పోతరవేని క్రాంతి కుమార్, అయిలావెని వీరాస్వామి, పెద్దపల్లి సుజాత పోచయ్య, చిట్ల శ్రీనివాస్, తాళ్ళ తిరుపతి, రేళ్ళ కోటయ్య, బోయిరి శ్రీకాంత్, పొలవేని మొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవి కుమార్ తదితరులున్నారు.

## తుల్ల శిక్షిత్ మరణం చాలా బాధాకరం

**సీనియర్ పాత్రికేయులు కోల లక్ష్మణ్,బూమేష్**

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన ప్రజా కళాకారుడు తూల్ల రాజేష్ కుమారుడు తూల్ల శిక్షిత్ మరణం చాలా బాధాకరమణి సీనియర్ పాత్రికేయులు కోల లక్ష్మణ్. తాజా మాజీ ఉపసర్పంచ్ కోడిపుంజుల బూమేష్ లు అన్నారు. శిక్షిత్ రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందాడు.అయన రెండవ వర్ధంతిని పురస్కరించుకొని పెద్దంపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లను పంపిణి చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ అయన జ్ఞపకార్థం ప్రతి ఏటా సామజిక సేవా కార్యక్రమాలు చేయటంతో అయన జ్ఞపకాలు సజీవంగా ఉంటాయాన్నారు.కానీ తల్లి తండ్రులకు కలిగిన శోకం తీరనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో తల్లి తండ్రులు తూల్ల లక్ష్మి రాజేష్.పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ లక్ష్మణ్.బంధు మిత్రులు పెగడపల్లి ప్రశాంత్. అక్షిత. పెగడపల్లి శ్రీనివాస్.సుధమళ్ళ శ్రీహరి.తూల్ల తిరుపతి.తూల్ల వెంకటేష్. పుట్ట శ్రీనివాస్.అరుముల్ల సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 5న 2వ రాష్ట్ర జూనియర్ అండ్ సబ్ జూనియర్ పారా అథ్లెంటిక్ ఛాంపియన్షిప్

**జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి.వేణుగోపాల్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

ఆగస్టు 5న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలోని అథ్లెటిక్ గ్రౌండ్‌లో 2వ రాష్ట్ర జూనియర్ అండ్ సబ్ జూనియర్ పారా అథ్లెంటిక్ ఛాంపియన్షిప్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి.వేణు గోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చాంపియన్‌షిప్ యువ పారా అథ్లెట్లను తమ ప్రతిభను ప్రదర్శించడానికి పోటీ అనుభవాన్ని పొందడానికి విజయవంతమైన క్రీడా కెరియర్‌ను నిర్మించుకోవడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని, ఆసక్తి ఉన్న దివ్యాంగులు పారా అథ్లెటిక్స్ చాంపియన్షిప్‌లో పాల్గొనాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మెగా ఈవెంట్‌లో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఏఐసీసీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఢల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఏర్పాటు చేసిన మెగా ఈవెంట్‌లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న వక్కీలు, లీగల్ ఎక్స్పర్ట్లు, కాంగ్రెస్ పార్టీ నేతలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ దేశ ప్రజల హక్కుల రక్షణ కోసం న్యాయ పోరాటాలు జరగాలని, అందుకోసమే లీగల్ సెల్ పని చేస్తోందని, కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన న్యాయవాదుల్ని ముందుకు తీసుకువెళుతోందని తెలిపారు. న్యాయ వ్యవస్థ పటిష్టత, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ న్యాయ పోరాటాలకు బలాన్నిచ్చేలా ఉందని చెప్పారు.

## పిఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల ప్రసారం

**పాల్గొన్న రైతులు, వ్యవసాయాధికారులు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పిఎం కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడతను ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి రైతు వేదిక నుంచి కృషి విజ్ఞాన్ కేంద్రం రామగిరి ఆధ్వర్యంలో రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి భక్తి శ్రీనివాస్, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్, కెవికె రామగిరి శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ నవ్య, మండల వ్యవసాయ అధికారి అలివేణి, పెద్దపల్లి మండలం ఆరు క్లస్టర్ల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినయ్, సువర్చల, పూర్ణచందర్, రచన, కల్పన, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు .

## కుబేర కవర్ సాంగులో నటించిన వారికి ఘన సన్మానం

**ఓదెల ప్రభాతవార్త:**




ఓదెల మండల కేంద్రంలో రంగుల దుకాణం సెంటర్ లో పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షులు డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కుబేర కవర్ సాంగ్ యూట్యూబ్ ఛానల్ లో ప్రజాధరణ పొందినందుకు పాట లో నటించిన కడేర్ల రమేష్, చైల్డ్ ఆర్టిస్ట్ అభిజిత్ , సాంగ్ నిర్మాత, ఎడిటర్ శ్రీరామోజు శ్రీనివాస్ , డి ఓ పి తోట శ్రీనివాసు లకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించినారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్ శ్రీనివాస్, డాక్టర్ భీష్మ చారి నేత , డాక్టర్ మాటేటి రాజు, క్యాతం వెంకటేశ్వర్లు, మెడికల్ రాజేంద్రప్రసాద్ ,నాగభూషణం, బూర రామచంద్రం, కుమార్, తాడికొండ సత్యం, సింగం రాజేందర్,గోపతి తిరుపతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ఫారెస్ట్ డే వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

విద్యార్థులకు సృజనాత్మకంగా బోధించడం ద్వారా వారు పలు విషయాలను నేర్చుకోవడానికి ఉత్సాహం ప్రదర్శించడంతోపాటు సమగ్ర అవగాహన వస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం మంకమ్మతోట లోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి ఫారెస్ట్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.విద్యార్థులకు పలు విషయాల పట్ల విశ్లేషణాత్మకంగా సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. ముఖ్యంగా సమాజంలో ప్రభావితం చేసేటువంటి అంశాల గురించి వారికి తప్పనిసరిగా తెలియచేయాలని కోరారు. ప్రభావిత అంశాలలో ఒకటైన అడవుల గురించి విద్యార్థులకు స్పష్టంగా తెలియజేయడం తో పాటు అడవిలో కలిగే లాభాల గురించి



విద్యార్థులకు చక్కగా తెలియజేయాలని తెలిపారు. అడవుల ప్రభావాన్ని ఏ విధంగా ఉంటుందో పలుకార్యక్రమాల ద్వారా విద్యార్థులకు స్పష్టంగా తెలియజేసి ఆసక్తిని పెంచాలని కోరారు.పలురకాల ఫలాలను వనరులను కల్పించేది అడవులేనని, అడవుల వలన నీటిసంరక్షణ జరుగుతుందన్నారు .ముఖ్యంగా అత్యంత ప్రమాదకరమైన వాయు కాలుష్యం నుండి రక్షిస్తుందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ చెట్లపెంపకం పట్ల ప్రత్యేకదృష్టి సారించా లన్నారు.దేశ ఆర్థికవనరులను పెంపొందించిన వారవుతారని చెప్పారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో పరిశ్రమల యొక్క స్థాపన వలన అడవుల శాతం తరుగుతుందన్నారు.అడవులను సంరక్షించడానికి పాటుపడాలని,ప్రభుత్వానికి చేయుతగా నిలవా లని కోరారు.కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు కార్యక్రమాలు ముఖ్యం గా అడవిరాజులు, అడవి చేస్తుంది జీవితం నాటికలు చాలా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు అలంకరించిన పలు వృక్షాల గేయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమితలో హౌస్ ప్రారంభవేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్ లో హౌస్ ప్రారంభ వేడుకలు ఘనంగా శనివారం జరిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పారమిత పాఠశాలల చైర్మన్ డాఈ.ప్రసాదరావు హాజరై దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా పాఠశాల విద్యార్థులు గృహాల వారిగా పతాక ఆవిష్కరణ,క్రీడా ప్రమాణ స్వీకారం,అద్భుతమైన మార్చ్ పాస్ట్‌తో వేడుకలు ప్రారంభమయ్యాయి.అనంతరం హౌస్ ప్రారంభ వేడుకలు లలో భాగంగా విద్యార్థులను ధ్యానచంద్,ఆర్యభట్ట, సి.వి.రామన్,చాణక్య గృహాలుగా విభజించి,ఈ గృహ ప్రారంభోత్సవ వేడుకలను చైర్మన్ ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌస్ సిస్టమ్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమూహచేతన, క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందన్నారు.విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఇది బాగా దోహదపడుతుందని పారమిత పాఠశాలల్లో గత 30 ఏళ్లుగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.హెడ్‌బాయ్ ,హెడ్‌గర్ల్ , ప్రతీ గృహానికి క్యాప్టెన్, వైస్ క్యాప్టెన్,అసెంబ్లీ ,సిసిఏ,స్పోర్ట్స్ క్యాప్టెన్ లను ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారని,ఈ గృహాలలోని విద్యార్థులు బృందాలు గా ఏర్పడి సాంస్కృతిక అంశాలు,క్రీడా అంశాలలో పోటీ పడడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన ,వి.యు. యం.ప్రసాద్,వినోద్‌రావు,ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ హౌస్ కన్వీనర్ కె.శ్రీనివాస్ ,పి.ఈ.టీలు జెట్టి శ్రీనివాస్ ,టి.శ్రీధర్ ,అశోక్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణకునికి సన్మానం

తిమ్మాపూర్,ప్రభాతవార్త:



మండలం లోని పోరండ్ల చాణక్య పురుషుల పొదుపు సహకార సంఘం పోరండ్ల 2లో గణకునిగా 28 సంవత్సరాలు విధులు నిర్వహించిన కోమటిరెడ్డి ఆదిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా శ్రీ శ్రీ రాజరాజేశ్వర పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు మదన వీరయ్య, చాణక్య పురుషుల పొదుపు సహకార సంఘం అధ్యక్షులు ఎల్లల సదానందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు గణకుడు అశోద రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ఆత్మీయ కానుక పోస్టర్ ఆవిష్కరణ

తిమ్మాపూర్,ప్రభాతవార్త:



మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో గన్నేరువరం మండలం లోని ప్రతీ గ్రామంలో ఇంటింటికి రాఖీ అందించే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతులమీదుగా కరీంనగర్ లో శనివారం పోస్టర్ ను ఆవిష్కరించారు.అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక గా నిలుస్తున్న రాఖీ పండగ ప్రాముఖ్యత ను పెంచడమే లక్ష్యం గా రాఖీ లతో పాటు మహాశక్తి దేవాలయంలో అమ్మవార్ల సన్నిధి లో ప్రత్యేక పూజలు చేసి ,పసుపు, కుంకుమ పంపిణీ చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు జగన్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేవిధంగా,సమాజం లో అనుబంధాలను మర్చిపోతున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కేంద్ర మంత్రి కొనియాడారు. అనుబంధాలను గుర్తుచేసుకునే విధంగా ఈ రాఖీ పంపిణీ కార్యక్రమాన్ని గత మూడేళ్లుగా నిర్వహిస్తున్నట్లు జగన్ రెడ్డి తెలిపారు.కలకాలం నిలిచిపోయే అనుబంధాన్ని మర్చిపోలేని రాఖీ పండగ రోజు రాఖీ లను మండల ప్రజలందరికీ అందించే కార్యక్రమాన్ని చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డి ని కేంద్రమంత్రి బండి సంజయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రఘు, సొల్లు అజయ్ వర్మ, వరాల జ్యోతి,బండారు గాయత్రి, మాసం గణేష్, తాడూరి కిరణ్ రెడ్డి, బామండ్ల రాజు, మునిగంటి సత్తయ్య, పుల్లెల రాము తదితరులు పాల్గొన్నారు.

## అచీవర్స్ లో స్నేహితుల దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం గ్రీటింగ్ కార్డ్స్ ఇచ్చి వారి సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జీవితంలో స్నేహితునిది ఒక ఉన్నతమైన స్థానం అని తెలియజేశారు. స్నేహం వలన ఆయుష్షు, జీవితకాలం పెరుగుతుందని,ఇది శాస్త్రీయంగా నిరూపించబడిందని మరోకసారి గుర్తు చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల సి.హెచ్. పల్లవి మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం విశిష్టతను,స్నేహితుల దినోత్సవం ఎలా ఆవిర్భవించిందో వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

## నేడు గట్టు దుద్దెనపల్లి సొసైటీ భవనం ప్రారంభోత్సవం

రానున్న రాష్ట్ర మంత్రులు తుమ్మల , దుదిల్ల, పొన్నం, నలమదా, ఎమ్మెల్యే కవ్వంపల్లి

సొసైటీ పిఐసి చైర్మన్ రాధా కిషన్ రావు

మానకొండూర్, ప్రభాతవార్త:





మానకొండూరు మండల పరిధిలోని ది. గట్టు దుద్దెనపల్లి విశాల సహకార పరపతి సంఘం నూతన భవనం, గోదాం, విగ్రహావిష్కరణ ప్రారంభోత్స వానికి ఆదివారం రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, నలమాద ఉత్తంకుమార్‌రెడ్డి, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా రానున్నారని గట్టుదుద్దె నపల్లి సంఘం పిఐసి చైర్మన్ అనభేరి రాధా కిషన్ రావు, పి ఐ సి సభ్యులు శనివారం తెలిపారు.ది గట్టుదుద్దనపల్లి సంఘం నూతన భవనం,గోదాం,సొంత నిధులతో సంఘం సభ్యుల సహకారంతో నిర్మించు కోవడం జరిగిందని తెలిపారు.నూతన భవన ప్రారంభోత్స వానికి రాష్ట్ర మంత్రులు రానున్న సందర్భంగా సొసైటీ పరిధి సభ్యులు రైతులు, కాంగ్రెస్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి ఐ సి చైర్మన్ రాధా కిషన్ రావు కోరారు.

## ఎరువుల బస్తాలను అధిక ధరలకు విక్రయం

అన్నారం లో ..రైతుల ఆందోళన

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఓ ప్రవేట్ రైతు సంగం లో ఎరువుల బస్తాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని గ్రామ రైతులు శనివారం సొసైటీ ఎదుట ఆందోళన చేపట్టారు. అన్నారం గ్రామంలోని రైతు ఉత్పత్తి దారుల సంఘంలో యూరియా బస్తాకు రూ. 300 లకు విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘంలో నానో డిఏపి తీసుకుంటేనే యూరయా బస్తాలను విక్రయించడం జరుగుతుందని రైతులు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాలలో యూరియా బస్తాకు రూ .270 సొసైటీలో విక్రయిస్తుంటే, అన్నారం గ్రామంలో ఎరువుల బస్తాలకు రూ.300 లకు అధిక ధరలకు విక్రయించి ప్రవేట్ సొసైటీలు దోచుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అధిక ధరలకు విక్రయించకుండా తగు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఇదే విషయమై మానకొండూరు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా, ఎరువుల బస్తాలు అధిక ధరలకు విక్రయించకుండా తగు చర్యలు చేపడతామని, మండల రైతులు నానో డిఏపి, నానో యూరియాను తప్పకుండా వరి పంటకు ఉపయోగించుకోవాలని దీని ద్వారా రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు.

# జిమ్ మరమ్మత్తులకు టెండర్లు పక్షం రోజుల్లో పనులు పూర్తి

## మున్సిపల్ కమీషనర్ అయాజ్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యం మీద దృష్టి పెడుతూ వస్తున్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపలిటీ పరిదిలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యమే మహాభాగ్యం రీతిలో ఉదయం, సాయంత్రం వాకర్స్, యువత వాకింగ్, జిమ్ చేస్తు వస్తున్నారు. గత కొంత కాలం క్రితం పాడైన జిమ్‌లను మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ టెండర్లను ఆహ్వానించి, వారికి పనులు అప్పగించడంతో శనివారం పనులు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల మైదానంలో మహిళలకు ప్రత్యేక జిమ్ ఏర్పాటు చేయటకు స్థల పరిశీలన చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో గల ఐదు జిమ్‌ల మరమ్మత్తులకై పనులు ప్రారంభమయ్యాయని, మహిళలకు ప్రత్యేక జిమ్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌ల దృష్టికి తీసుకెళ్లగా వారు అమోదం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని వాకర్స్, ప్రజలకు అందరికి అందుబాటులో ఉండేవిధంగా మున్సిపల్ పరిధిలోని ఐదు జిమ్‌ల మరమ్మత్తులు, మహిళలకు వేరుగా జిమ్



ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. 15రోజుల్లో కాంట్రాక్టర్లు జిమ్ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సహాకరించిన ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల ప్రిన్సిపలన డాక్టర్ బి రమేష్, ఉపాధ్యాయ బృందానికి కమీషనర్ మహ్మద్ అయాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్, ఈఈ శ్రీకాంత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సాయి ఆశ్రమానికి ప్రముఖ కంటి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి రూ. 25 వేల విలువ గల మెటీరియల్ అందజేత

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలకు జమ్మికుంట రూప కంటి ఆసుపత్రి ప్రముఖ కంటి వైద్యుడు చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 75వ జన్మదిన వసంతోత్సవం నుండి 76వ జన్మదిన వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సాయి ఆశ్రమాన్ని సందర్శించి రూ. 25 వేల విలువ గల మెటీరియల్ అందజేశారు. ఆశ్రమంలో గల దివ్యాంగ విద్యార్థులకు శిక్షణ ఇచ్చే ప్రత్యేక ఉపాధ్యాయులకు, తదితర సిబ్బందికి ఒక అరగంట పాటు దివ్యాంగ విద్యార్థులు ఏ కారణాల చేత జన్మిస్తారు, జన్మించిన తర్వాత ఏం చేయాలి, వాళ్లకి ఎలాంటి శిక్షణ ఇవ్వాలి, అందులో తల్లిదండ్రుల పాత్ర, స్పెషల్ టీచర్స్ పాత్ర, సైక్రియాటిస్ట్ పాత్ర, ఫియోథెరపిస్ట్ పాత్ర, స్పీచ్ థెరపిస్ట్ పాత్ర, సమాజం యొక్క పాత్ర గురించి ఆశ్రమంలో గల సిబ్బందికి కూలంకషంగా వివరించారు. డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని ఆశ్రమ సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి




శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఆశ్రమానికి 25 వేల రూపాయల విలువ గల ఎలక్ట్రికల్ సామాను, నల్లాలు, ఫ్రెష్ డోర్స్, వెస్టన్ బేషన్స్, ఆశీర్వాద్ పైప్స్, తదితర వస్తువులను ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములుకి అందజేశారు.

## నానో డీఏపీ, నానో యూరియాను రైతులు పంటలకు ఉపయోగించాలి -- కట్కూరి అశోక్ రెడ్డి

*కమలాపూర్, ప్రభాత వార్త:*

నానో డీఏపీ, నానో యూరియాను రైతులు పంటలకు ఉపయోగించి అధిక దిగుబడులు సాధించాలని భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక, ఇఫ్కో ఈ బజార్లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి లైవ్ కార్యక్రమాన్ని కమలాపూర్ బిజెపి మండల నాయకులు, రైతులు పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి మాట్లాడుతూ 9 కోట్ల 70 లక్షల కంటే ఎక్కువ రైతులకు ఈ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా అర్హులైన రైతులందరికి రూ. 2000 చొప్పున ప్రధాని నరేంద్ర మోడీ 20,500 కోట్ల పీఎం కిసాన్ సమ్మాన్‌నిధి నగదు బదిలీ చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి సహాయంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో ఈ బజార్ సేల్స్ అసిస్టెంట్ ఈసంపల్లి అరుణ్, బండి కోటేశ్వర్, సంఘుని సాంబయ్య, మామిడిచెట్టి శేఖర్, గొట్టి రమేష్, జగదీష్ కుమార్, మారం రమేష్, ఇమ్మడి శ్రీనివాస్, సంధ్యగాల ప్రభాకర్, మెట్‌పల్లి రవి, బండి ఆనందం, రమేష్, సాంబయ్య, ఇమ్మడి శ్రీకాంత్, మల్లయ్య, నిగ్గుల సంపత్, రాంబాబు, కుమ్మరి రవీందర్, సంగె రాజు, చిలుముల మల్లయ్య, వరికోలు రాజు, కిరణ్, రవి, నదునూరి బాబు, సదయ్య, పలువురు రైతులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మేక గుండెతో ప్రయోగాత్మక బోధన

*కమలాపూర్, ప్రభాత వార్త:*



కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయురాలు కె. రమాదేవి ఒక మేక గుండెను తీసుకువచ్చి విద్యార్థులకు ప్రత్యక్షానుభవాన్ని కలిగిస్తూ గుండె పనిచేసే విధానాన్ని వివరించారు. ఈ ప్రయోగాత్మక బోధన ద్వారా విద్యార్థులు గుండె నిర్మాణం, దాని పనితీరును చక్కగా అర్థం చేసుకోగలిగారు, ఈ రకమైన బోధనా పద్ధతి విద్యార్థులకు సబ్జెక్ట్ పట్ల ఆసక్తిని కలిగిస్తుందని, వారు నేర్చుకున్న విషయాలను మరింత బాగా గుర్తుంచుకోగలుగుతారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి ప్రయోగాత్మక బోధన ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే. వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కటి విద్యను అందించడానికి ఉపాధ్యాయులు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి ప్రయోగాత్మక బోధన ద్వారా విద్యార్థులు సైన్స్ పట్ల మరింత ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు గుండె నిర్మాణం, పనితీరు గురించి చక్కగా అర్థం చేసుకున్నారని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని విద్యార్థులు కోరారు.

# హుజూరాబాద్ వార్త

## ఆర్యవైశ్య స్మశాన వాటిక ఫినిషింగ్ పనుల ప్రారంభం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



హుజురాబాద్ పట్టణ శివారులోని ఆర్యవైశ్య హిందూ స్మశాన వాటిక చుట్టూ 5 లక్షల వ్యయంతో ఫినిషింగ్ వైరు వేసే పనులకు శనివారం శంఖుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, ఏఈ సుధాకర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు గందె శ్రీనివాస్, హరి శంకర్, నార్ల రాజేందర్, గర్రెపల్లి శ్రీనివాస్, పూల్లూరి శ్రీకాంత్, కటకం శ్రీనివాస్, నూక శ్రీనివాస్, బల్లు పున్నం, రేణికుంట్ల సురేష్, నార్ల శ్రీనివాస్, గంగిశెట్టి ప్రభాకర్, యాంసాని శశిధర్, శివనాదుని శ్రీనివాస్, శ్రీనాథ్, అయిత బిక్షపతి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను సందర్శించి రాత్రి బస చేసిన ఎంపిడివో బాబు

*కమలాపూర్, ప్రభాత వార్త:*



కమలాపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను ఎంపిడివో గుండె బాబు సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా అతను విద్యార్థులతో ముచ్చటించి వారి వివరాలు, కుటుంబ నేపథ్యాలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, వారి అవసరాల గురించి కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపిడివో బాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుపై దృష్టి సారించి, మంచి ఫలితాలు సాధించాలని కోరారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, అందుకే విద్యార్థులు చక్కగా చదువుకోవాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరు కావాలని, రోజువారీ హోంవర్క్ పూర్తి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, హాస్టల్లోని ఆహార నాణ్యత, వంటగది పరిశుభ్రతను పరిశీలించారు. తరగతి గదులు, వసతి గృహాలను కూడా పరిశీలించి, వార్డెన్ కు అవసరమైన సూచనలు ఇచ్చారు. రాత్రి సమయంలో ఎంపిడివో బాబు విద్యార్థులతో కలిసి హాస్టల్ లో నిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రాజన్న, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ రావడంతో ప్రారంభించుకోలేకపోయాం

**మేము చేపట్టిన ఎత్తిపోతల పథకాన్ని వారేదో చేసినట్లు ఫోజులు కొడుతున్నారు**

**మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎల్లంపల్లి వద్ద గోదావరి నదిపై శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మించినప్పటికీ ఇక్కడి రైతులకు చుక్క నీరు ఇవ్వకుండా అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ వారు కాదా అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ప్రశ్నించారు. ఎక్కడో ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిపైనే రామగుండం రైతులు ఆధారపడాల్సి దుస్థితికి కారణం కాంగ్రెస్ పార్టీ వారిని ధ్వజమెత్తారు. చివరి ఆయకట్టు రైతుల పంట పొలాలకు నీళ్ల అందక పంటలు ఎండిపోతుంటే రామగుండం రైతుల కోసం ఒక ఎత్తిపోతల పథకం నిర్మించాలని బీఆర్ఎస్ పార్టీ మొదటిసారి అధికారంలోకి వచ్చాక అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 డిసెంబర్ లో రూ.72 ఒట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పథకానికి భూమి పూజ చేసేందుకు 2018 ఫిబ్రవరి 27న అప్పటి సీఎం కేసీఆర్ స్వయంగా ముర్మూర్ గ్రామానికి వచ్చారని చెప్పారు. ఈ పనులను ఏడాదిలోగా పూర్తి చేయాలని అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశించినప్పటికీ, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పనులు ఆలస్యం అయ్యాయని, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే దాదాపు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనులు అన్నింటిని కూడా పూర్తి చేయడం జరిగింది కుక్కల గూడూర్ రైతులను అడిగితే చెప్తారు. పైపులు వేసిన సంగతి. కాంగ్రెస్ పార్టీ వారికి కనీసం ఇక్కడి రైతులకు నీరు అందించేందుకు ఒక ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించాలనే సోయి కూడా వారికి లేదని, తాము చేపట్టిన పనులను వారు ఏదో సాధించినట్టుగా ఫోజులు కొట్టడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే ఓటు ద్వారా కర్రు కాల్చి వాత పెడతారని కోరుకంటి చందర్ హెచ్చరించారు. ఎన్నికల కోడ్ రావడంతో రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించుకోలేకపోయామని, రామగుండం రైతులకు అన్ని విషయాలు తెలుసునని అన్నారు.

## 52 మందిలో 5 గురిని మాత్రమే ఇన్‌వాలిడేషన్ చేయడంలో అంతర్యమేమిటి

**ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**

**యైటింక్లయిన్‌కాలనీ,ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1లో 9 నెలలు 52 మంది కార్మికులకు జీతాలు రాకుండా చేసి కోత పెట్టి చివరకు కేవలం 5గురిని మాత్రమే ఇన్‌వాలిడేషన్ చేయడంలో అంతర్యమేమిటని ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ప్రశ్నించారు. కార్మికుల సమస్యలపై సింగరేణి సిఅండ్ఎండికి విన్నవిస్తూ ఓసిపి 1 ప్రాజెక్ట్ గని ఇన్‌ఛార్జి మేనేజర్ రమేష్‌కు శనివారం ఆయన వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 47 మంది కార్మికులను అన్యాయంగా ఫిట్ ఫర్ సేమ్ జాబ్ అంటే ఇంతకంటే దారుణం ఏముంటుందని మండిపడ్డారు. ఫిట్ అయితే 9నెలలు క్రితమే వాళ్ళ పని వాళ్ళకిస్తే 9నెలల జీతం దగ్గరదగ్గరగా 10 నుంచి 16 లక్షల రూపాయల జీతం నష్టం నష్టపోకుండా ఉండేవారని అన్నారు. 52 మంది కార్మికులు ఇప్పటికే హయ్యర్ రిఫరెల్‌కు పోయిన వారిని 9 నెలలు అన్ ఫిట్‌లో ఉంచి ఇప్పుడు అందరూ ఫిట్ అంటే అర్థం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే 52 మంది కార్మికులను అన్‌ఫిట్ చేయాలని సింగరేణి యాజమాన్యంను డిమాండ్ చేశారు. అదేవిధంగా సంస్థ గడిచిన లాభాలను వెంటనే తెలియజేసి, 35శాతం వాటా కార్మికులకు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సలీం, జక్కుల చంద్రయ్య, రవికుమార్, శశి, నాగరాజు, ఎం.ప్రభాకర్ రెడ్డి, డి.తిరుపతి రావు, బి.సంపత్, చారి, కుమార స్వామి, సమ్మిరెడ్డి, జంజర్ల తిరుపతి, అన్వర్, ఓదెలు, రాయలింగు, రాజేశం, స్వామి తదితరులున్నారు.

## గోదావరిఖనిలో బిజెపి సమీక్షా సమావేశం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



ఈ నెల 5,6న బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన నేపథ్యంలో గోదావరిఖని మార్కండేయకాలనీలోని బిజెపి కార్యాలయంలో పార్టీ నాయకుల సమీక్ష శనివారం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ప్రతి బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నాయకులు, మండల అధ్యక్షులు, ప్రబారీలు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ పర్యటనను విజయవంతం చేయడం ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలాన్ని మరో మెట్టు ఎక్కించేందుకు ఇది ఓ గొప్ప అవకాశమని పేర్కొన్నారు. పర్యటనలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలోఐత పవన్, బోడకుంటి సుభాష్, ఉరగొండఅపర్ణ, గుండ బోయిన భూమన్న, కోడూరి రమేష్, పిడుగు కృష్ణ, తోట కుమారస్వామి, తడగొండ నరసన్న, మచ్చ విశ్వాస్, ఈదునూరి చిరంజీవి, సిలువేరు అంజి, గర్వందుల అభి, అందె రాజకుమార్ చారి, జక్కన బాలు, సిలారపు కళ్యాణ్, సంతోష్, బంగారి శ్రీను తదితరులున్నారు.

## ప్రధాని మోడీ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన రైతులు

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



పాలకుర్తి మండలంలోని పాలకుర్తి, పుట్నూరు, కుక్కలగూడురు రైతు వేదికల నుంచి మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్, ఎఈఓలు బి.శశిధర్, ఎం.యోజన, జె.సుష్మ, రైతులు ప్రధాని మోడీ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ 20వ విడత పిఎం కిసాన్ నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎఓ బండి ప్రమోద్ మాట్లాడుతూ పాలకుర్తి మండలంలో పిఎం కిసాన్ 20వ విడత నిధులు రూ.74.48 లక్షల రైతుల ఖాతాల్లో నేరుగా జమా చేస్తున్నట్లు, మండలంలో 8647 మంది పట్టాదారులు ఉండగా, ఇందులో 3724 మంది రైతులు కిసాన్ నిధులకు అర్హులని, ఒక్కో రైతు ఖాతాలో 2వేలు నేరుగా జమ చేయనున్నట్లు తెలిపారు.

## ఫీల్డ్ ట్రిప్‌లో వ్యవసాయ క్షేత్రాల సందర్శన

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు వ్యవసాయ క్షేత్రాలను శనివారం సందర్శించారు. వ్యవసాయం విద్యార్థులలో అవగాహన పెంచేందుకు ఈ సందర్శన చేపట్టారు. మేడిపల్లి సెంటర్ సమీపంలోని వ్యవసాయ క్షేత్రాన్ని విద్యార్థులు సందర్శించి, నారు నాటు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతుల సహకారంతో విద్యార్థులు నారునాటే ప్రక్రియలో స్వయంగా పాల్గొని వ్యవసాయన పద్ధతులపై నిజమైన అవగాహన పొందారు. అదేవిధంగా గ్రామీణ జీవనశైలి, ప్రకృతి సమీక్ష, సంప్రదాయ పద్ధతులపై విద్యార్థులు ఆసక్తికరంగా గమనించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, టీచర్లు ఉన్నారు.

## చిరువ్యాపారి కి గొడుగు అందజేత

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి ఎదురుగా మొక్క జొన్న పొత్తులు కాల్చి అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న చిరు వ్యాపారి వృద్ధుడు మల్లయ్యకు భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమా పెద్ద గొడుగును శనివారం అందజేశారు. జీవనం కొనసాగించేందుకు వృద్ధాప్యంలో సైతం చిరువ్యాపారం చేసుకుంటూ ఎండకు, వానకు ఇబ్బందులు పడుతుండగా గమనించి ఈ గొడుగు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కటుకు ప్రవీణ్, బొల్లం మధుబాబు, కళ్యాణ్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## సింగరేణి ఆర్జీ 2లో 108శాతం బొగ్గు ఉత్పత్తి

**జీఎం బి.వెంకటయ్య**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 2 ఏరియా నుంచి జూలై నెలలో 6,80,500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 7,31,702 టన్నులతో 108శాతం జరిగిందని జిఎం బి.వెంకటయ్య ప్రకటనలో తెలిపారు. ఓబి వెలికితీతలో 39,00,000 క్యుబిక్ మీటర్లకు గాను 39,80,550 క్యూబిక్ మీటర్లతో 102శాతం జరిగిందని తెలిపారు. 2025-26 ఈ ఆర్థిక సంవత్సరానికి బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 19,87,900 టన్నులకు గాను 26,57,533 టన్నులు, 134శాతం, ఓబి వెలికితీతలో 1,97,50,000 క్యుబిక్ మీటర్లకు గాను 1,90,92,165 క్యూబిక్ మీటర్లతో 97శాతం ఓవర్ బర్డెన్ వెలికి తీయడం జరిగిందని వివరించారు. జూలై మాసంలో ఓసిపి3 సిహెచ్‌పి నుంచి 7,17,011 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. జూలై మాసంలో కంపెనీ మొత్తంలో అత్యధిక ఉత్పత్తి లక్ష్యాలు సాధించి ఆర్జీ 2 ఏరియాను మొదటి స్థానంలో నిలిపిన ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షాలను దృష్టిలో పెట్టుకొని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ముందుగానే ఉత్పత్తి లక్ష్యాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వారు తెలిపారు.

## సింగరేణి ఆర్జీ 2లో క్వార్టర్ కౌన్సెలింగ్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 2 ఏరియా, జిడికె 11వ గని, ఓసిపి1 ఉద్యోగులలో ఇంతవరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కోసం స్థానిక సిఈఆర్ క్లబ్‌లో డిజిఎం పర్సనల్ అరవింద్ రావు క్వార్టర్ కౌన్సెలింగ్‌ను శనివారం నిర్వహించారు. 518 క్వార్టర్లకు గాను, 114 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, కౌన్సిలింగ్ కి 48 మంది హాజరయ్యారు. ఇందులో 42 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, డివైపిఎం వేణుగోపాల్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, క్వార్టర్‌సెక్షన్ ఇన్‌చార్జ్ క్లర్క్ మమతా, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, జ్యోతి తదితరులున్నారు.

## సత్తా చాటిన క్రిసెంట్ హైస్కూల్ విద్యార్థులు

**పెద్దపల్లి,ప్రభాతవార్త:**




ఎన్టీపీసీలో నిర్వహించిన జిల్లా స్థాయి అసోసియేషన్ ఆటల పోటీల్లో పెద్దపల్లికి చెందిన క్రిసెంట్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. 8వ తరగతి విద్యార్థిని బి.మధుప్రియ ట్రైయాథ్లాన్ ఈవెంట్‌లో రజత పతకం, 10వ తరగతి విద్యార్థి అబ్దుల్ ఇర్ఫాన్ 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించాడు. ఇందులో బి.మధుప్రియ ఈ నెల 3, 4 తేదీల్లో హన్మకొండలోని జెఎన్ స్టేడియంలో జరుగనున్న 11వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ పోటీల్లో పాల్గొననుంది. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎస్‌డబ్ల్యు.అయాజ్, సిఇఓ.తహాబిలాల్, మేనేజింగ్‌డైరెక్టర్ జమీరుద్దీన్, ప్రిన్సిపాల్ టి.విజయ్ కుమార్, క్రిసెంట్ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపల్ వాసియా తబస్సుమ్ అభినందించారు. వీరి గెలుపునకు సహకరించినపిఈటిలురాజేందర్, మోహన్‌లను ప్రత్యేకంగా అభినందించారు.

# బీజేపీలో వ్యక్తిగత నిర్ణయాలుండవ్

- సొంత నిర్ణయాలను నాయకత్వంపై రుద్దబోం
-పదవుల కోసం ఏనాడూ పాకులాడబోం
-పార్టీ ఆదేశాలను శిరసావహిస్తాం
-పత్రికల్లో తప్పుడు వార్తలు రాయొద్దని కోరుతున్నా
-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

చొప్పదండి ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండబోవని, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు ఈ మేరకు కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో కిసాన్ సమ్మాన్ నిధి సైకిల్ పంపిణీ అనంతరం పలువురు విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించి వివరణ ఇచ్చారు. ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ నాయకత్వమే నిర్ణయిస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. "మాకు ఈ పదవి కావాలి? ఆ పదవి కావాలంటూ సొంత నిర్ణయాలను ఎన్నడూ పార్టీ నాయకత్వంపై రుద్దబోం. ఎందుకంటే బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. నాయకత్వం ఏది చెబితే అది శిరసావహించి పనిచేస్తాం. పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయాలను అమలు చేయడమే కార్యకర్తలుగా, నాయకులుగా మా బాధ్యత"అని పేర్కొన్నారు. ఈరోజు కరీంనగర్ జిల్లా చొప్పదండిలో కిసాన్ సమ్మాన్ నిధి, సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై వెళుతుండగా ఓ పత్రికలో తనను మంత్రి పదవి నుండి విముక్తి చేయాలంటూ వస్తున్న వార్తలపై మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. మీడియాలో తప్పుడు కథనాలను రాయవద్దని కోరారు



## సింగిల్ విండోలను తనిఖీ చేసిన జిల్లా సహకార అధికారి

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలంలోని మల్యాల ,పోతారం, నూకపల్లి, తక్కల్లపల్లి వ్యవసాయ సహకార సంఘాలను శనివారం జగిత్యాల జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయా సింగిల్ విండోల పరిధిలో కేటాయించిన ఎరువులు సంబంధించిన విక్రయాల నమోదును పరిశీలించారు, రైతులకు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్కు ఆధారంగా యూరియాను అందించాలన్నారు, ఆయన వెంట జిల్లా సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్ మల్లేశం మల్యాల, పోతారం ,నూక పల్లి, తక్కళ్ళపల్లి సింగిల్ విండోల సీఈవోలు రుత్త శ్రీనివాస్, కంఠం గంగాధర్, అనిల్ రెడ్డి, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## అమ్మ పాలు బిడ్డలకు అమృతం

-సూపర్ వైజర్ అలవాల భారతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



అమ్మ పాలు బిడ్డలకు అమృతం అని కోరుట్ల అంగన్ వాడి సూపర్ వైజర్ అలవాల భారతి అన్నారు. శనివారం కోరుట్ల పట్టణంలోని మ్యాదరి వాడ పోచమ్మ ఆలయం వద్ద తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడి సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ తల్లిపాల వల్ల శిశువులకు పరిపూర్ణమైన పౌష్టికాహారం అందుతుందని, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల వల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాలు ఆమె వివరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులు, గర్భిణీలకు అంగన్ వాడి సూపర్ వైజర్ అలవాల భారతి పరిపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి శృతిలయ, అంగన్ వాడి టీచర్లు అన్నం లక్ష్మి ౼ 1, ప్రసన్న లక్ష్మి ౼ 1, శ్రీదేవి, భాగ్యలక్ష్మి ౼ 1, బదర్ సుల్తానా, ఆశాలు అన్నపూర్ణ, జ్యోతి, శారద, తల్లులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బృందం పరిశీలన

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఆరవెల్లి గ్రామంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ సర్వే లో భాగంగా కేంద్ర బృందం గ్రామంలోని అభివృద్ధి పనులను పరిశీలించారు. టీం సభ్యులు ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం కమ్యూనిటీ డంపింగ్ యార్డులు, హెల్త్ సబ్ సెంటర్, మతపరమైన సంస్థలు, ఇంకుడు గుంతలను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో టీం సూపర్వైజర్ వి. మధుకర్ , జిల్లా ఎస్ బి ఎం కోఆర్డినేటర్ చిరంజీవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.శ్రీనివాస్ రెడ్డి , ఈసీ రమాపతి, ఈజీఎస్ కంప్యూటర్ ఆపరేటర్ రజనీకాంత్, పంచాయతీ కార్యదర్శి అనిత, అంగన్వాడీ కార్యకర్తలు ,ఎంపీడబ్ల్యూఎస్ వర్కర్స్ , ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలి

భీమారం, ప్రభాతవార్త :



రైతులు నానో యూరియా వైపు ముగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి షాహిద్ అలీ అన్నారు. మండలంలోని రాజలింగంపేట్ గ్రామంలో క్షేత్రస్థాయిలో నానో యూరియా వినియోగం పట్ల శనివారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజుల్లో ఖరీదైన ఎరువులు అధిక ఉత్పత్తి ఖర్చులు రైతులను ఆర్థికంగా ఒత్తిడికి గురి చేస్తున్నాయని, ఈ నైవేద్యంలో కేంద్ర ప్రభుత్వం ఇఫ్కో ద్వారా తీసుకొచ్చిన నానో యురియా రైతులకు ఒక వరమన్నారు. యూరియా అనేది గ్రాన్యులర్ యూరియాకు ప్రత్యామ్నంగా అభివృద్ధి చేసిన ద్రవ రూపంలోని ఎరువని, ఇది సాధారణ యూరియా కంటే ఎక్కువ ప్రభావం చూపిస్తుందన్నారు. మొదటి దఫా 2530 రోజుల్లో 500 మిల్లీ లీటర్లు నానో యూరియా 45 50 రోజుల్లో 500 నానో యూరియా రెండో దఫగా వాడుకోవచ్చని, మట్టి నాణ్యత చెడిగొట్టదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సౌమ్య, గ్రామ రైతులు, కోరమండల్ కంపెనీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త




## గ్రెన్ మార్కెట్ అధ్యక్షునిగా కొల్లూరి ఆనందం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి గ్రేన్ మార్కెట్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొల్లూరి ఆనందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు సభ్యులు ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించుకున్నారు ఉపాధ్యక్షులు గా యాంసాని సాంబమూర్తి, మాదూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా కటకం మల్లికార్జున్ (మహేష్), కోశాధికారిగా నలుమాచు విజయ్ కుమార్, సహాయ కార్యదర్శిగా సూర రమేష్ ఎన్నికయ్యారు.

## నేడు నలుగురు మంత్రుల రాక

రామడుగు, ప్రభాతవార్త:

మండల పరిధిలోని షానగర్ గ్రామానికి నేడు నలుగురు మంత్రులు హాజరుకానున్నారు ఈ మేరకు షా నగర్ గ్రామంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో రేషన్ కార్డుల పంపిణీకి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్,వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరుకానున్నారు నియోజకవర్గం లోని కాంగ్రెస్ శ్రేణులు అందరూ ఈ సమావేశానికి హాజరుకావాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.

## ఆలయ నిర్మాణానికి లక్ష 11116 విరాళం అందజేత

మల్యాల, ప్రభాతవార్త:



కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల మండల పరిధిలో గల రామన్నపేట కు చెందిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరాముడు, శ్రీ సత్యనారాయణ స్వామి వారల గుడి నిర్మాణానికి రామన్నపేట కు చెందిన మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ గడ్డం మల్లారెడ్డి రూ, ఒక లక్ష 11 వేల 116 విరాళాన్ని అందజేశారు, ఈ మేరకు శనివారం ఆలయంలో అర్చకులు పలువురు దాతల సమక్షంలో నగదు మొత్తాన్ని అందజేశారు, కార్యక్రమంలో అర్చకులు నరసయ్య, దాతలు రామేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం రోజు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి భాస్కర్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు, పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరుతున్న పేదల సొంతింటి కల

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- 144 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ**

వేములవాడ, ప్రభాతవార్త.

ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్ లో వేములవాడ పట్టణంలోని 144 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో 144 మంది అర్హులకు బస్ డిపో పక్కన ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల స్థలంలో ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించి, నిరుపయోగంగా మారిన ఇండ్లను పేద ప్రజలకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. బస్ డిపో పక్కన ఉన్న నిర్మాణానికి 7 కోట్ల 63లక్షలు మంజూరు అయి, ఇందులో 2కోట్లు ఖర్చు పెట్టగా, మిగిలిన 5 కోట్ల 63లక్షలను 144 మందికి పంచుతూ నిర్మాణాలు పూర్తి చేస్తామని అన్నారు. 12 బ్లాకులలో జి ప్లస్ 2తో 144 ఇండ్లు ఉన్నాయని తెలిపారు.



గత ప్రభుత్వం పదేళ్ల పేదలకు ఇండ్లు ఇవ్వలేదని, కానీ తాము ఇచ్చే ఇళ్లతో పేదల కళ్లల్లో ఆనంద బాష్పాలు కనిపిస్తున్నాయని అన్నారు. ఇండ్లు పొందిన ప్రజలు అభిమానంతో సిఎం రేవంత్ రెడ్డి ఫొటోలు పెట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులున్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-ఏ.ఐ.ఎస్.బి రాజన్న**

**-సిరిసిల్ల జిల్లా ప్రథమ మహాసభలో ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ ఆరోపణ**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రథమ మహాసభ వేములవాడ స్థానిక ఏ.ఐ.ఎస్.బి కార్యాలయంలో జిల్లా కన్వీనర్ తాళ్ల పెల్లి గణేష్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ పాల్గొని ప్రసంగించారు . ఈ సందర్భంగా హకీమ్ నవీద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లో అధికారం చేపట్టి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ వరకు పూర్తిస్థాయిలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు ,మంత్రులు తమ ప్రభుత్వ వేతనాలు తీసుకుంటూ విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు , మరో వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ పాఠశాలు సమస్యల నిలయాలుగా మారాయి అని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నా




ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తుందని అన్నారు తక్షణమే రాష్ట్రంలో ఉన్నటువంటి ఘనంగా సమస్యల పరిష్కరిస్తూ పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్ షిప్ లు ,రీ ఎంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు, ఈ మహాసభ లో రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు .అధ్యక్షులుగా బోయిని వేణు ,ప్రధాన కార్యదర్శి గా తాళ్ళ పల్లి గణేష్ ,ఉపాధ్యక్షులు సాయి రామ్,అనిల్ , కార్యదర్శులు సాయి అక్షిత్ ,సురేష్ బాబు,కోశాధికారులు రాకేష్ ,కార్యవర్గ సభ్యులు కమలాకర్,విద్యాసాగర్ ,మహేష్ లను ఎన్నుకున్నారు.ఈ మహాసభ లో రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ పంటలపై విద్యార్థుల అధ్యయనం

చందుర్తి ఆగస్టు 2 ప్రభాతవార్త:



గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవం కార్యక్రమంలో భాగంగా శనివారం చందుర్తి మండలం అశిరెడ్డిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ అనుబంధ మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల విద్యార్థినిలు సాగు పంటలపై అధ్యయన కార్యక్రమం నిర్వహించారు. రైతులు సాగుచేసిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిలో ఉన్న లోపాలను గుర్తించి నివారణ పై అవగాహన కల్పించారు. పంటల సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు సూచనలు ఇచ్చారు. విశ్లేషణాత్మక విధానాలతో ఏర్పాటు చేసిన మ్యాపింగ్ ప్రదర్శన గ్రామీణ స్వరూపాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం ధరూర్ గ్రామానికి చెందిన కొలుగురి లవన్ రావు కోడలు కొలుగురి సాయి వర్ధన్ భార్య అక్షర మరణించగా వారి కుటుంబ సభ్యులను స్వగృహం హౌసింగ్ బోర్డు కాలనీలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట నాయకులు గోలి శ్రీనివాస్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ క్యాదసు నాగయ్య ఒడ్డి రామ్మోహన్ రావు బోడ్ల జగదీష్ నక్కల రవీందర్ రెడ్డి షోయబ్ ఉల్ హక్ వార్డునాయకులు తదితరులు ఉన్నారు

## జూనియర్ న్యాయవాదుల సమస్యలుపరిష్కరించాలి

**బిసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జూనియర్ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని బీ.సీ న్యాయవాదుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ న్యాయవాదుల పై దాడులు ఎక్కువ అయ్యాయని వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని అన్నారు. యువ న్యాయవాదులకు స్టైఫండ్ రూ.10 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాటలను గుర్తు చేశారు .హెల్త్ ఇన్సూరెన్స్ పరిధిని పెంచాలని, స్టేషన్ బెయిల్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ న్యాయవాదులకు వారి ప్రాక్టీస్ ప్రారంభంలో ఆర్థికంగా సహాయపడటానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి మరియు వృత్తిపరమైన మార్గదర్శకం అందించడానికి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.



# వేములవాడ వార్త

## పేదలకు అండగా సీఎం సహాయనిధి

ప్రభాతవార్త కోనరావు పేట:



పేద ప్రజల అండగా సీఎం సహాయ నిధి. అని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య, అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 12 లక్షల 96వేల 500 రూపాయలు 40 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రోత్సాహంతో అత్యధిక నిధులు మన నియోజకవర్గానికి వస్తున్నాయని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఫిరోజ్ పాషా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ మాజీ సెస్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు బాసెట్టి నాగరాజు మందాల లింబయ్య, ప్రభాకర్ రెడ్డి వెంగలి వెంకన్న శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పొలా నందు గౌడ్ మాజీ జెడ్పిటిసి గోట్టే రుక్మిణి , కచ్చకాయల బాలరాజు రాసరవీందర్ పెంతల శ్రీనివాస్ దుర్గ నారాయణ బోయిన లింబయ్య దేవరాజు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కాజ్వే నిర్మాణం ప్రారంభం

ప్రభాతవార్త కొనరావుపేట:



ఎట్టకేలకు మండల కేంద్రానికి వెళ్లే ప్రధాని కల్వర్టు స్థానంలో కాజ్వే నిర్మాణం పనులు శనివారం ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రానికి వెళ్లే లో లెవెల్ కల్వర్టు కూలిపోయి ప్రమాదకరంగా మారింది. నిత్యం మల్కాపేట్ రిజర్వాయర్ నీరు వెళ్లడంతో వాహనదారులు అధికారులు ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రోత్సాహంతో ఆర్ అండ్ బి ఏఈ నవ్య శ్రీ పనులు ప్రారంభించారు. కాగా మండల కేంద్రానికి వెళ్లే ప్రజలు వాహనదారులు నిమ్మ పెల్లి ఎక్స్ రోడ్డు రహదారి నుండి కోనరావుపేట మండల కేంద్రానికి వెళ్లాలని ఏ ఈ తెలిపారు.

## అంధకారంలో ప్రభుత్వ కార్యాలయాలు

ప్రభాతవార్త కొనరావుపేట:

కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు అంధకారంలో ఉన్నాయి. కోనరావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు రాత్రిపూట లైట్లు లేక అంధకారంలో ఉన్నాయి. ప్రధాన కార్యాలయాల ఆవరణలో లైట్లు లేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రాత్రిపూట లైట్లు ఉండేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు





## ఐటీ మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన ఐసిడిఎస్ అధికారులు

మంథని,ప్రభాతవార్త :



రాష్ట్ర ఐటీమంత్రి శ్రీధర్‌బాబు ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వచ్చిన సందర్భంగా శనివారం మంథని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఓ పుష్పలత ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబు ను సన్మానించారు. పట్టణంలోని సిడిపిఓ కార్యాలయం వద్ద మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలించడానికి మంత్రి వచ్చిన సందర్భంగా ఐసిడిఎస్ అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా స్వాగతం పలుకి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అంగన్వాడి శాఖ పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఓసిపిని సందర్శించిన టిజిఎన్‌పిడిసిఎల్ సిఅండ్ఎండి

గోదావరిఖని,ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఎంఓసిపిని టిజిఎన్‌పిడిసిఎల్ సిఅండ్ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి శనివారం సందర్శించారు.ఎంఓసిపి వద్ద నిర్మించనున్న పంపుడ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టు కు సంబంధించి గని వ్యూ పాయింట్ నుంచి పరిశీలించారు.ప్రాజెక్ట్ సంబంధించి మ్యాపులను పరిశీలించి, ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ తరలింపు, ఖర్చు, గ్రిడ్ కనెక్టివిటీకి సంబంధించి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం ఆంజనేయ ప్రసాద్, ఏరియా ఇన్‌ఛార్జి ఇంజనీర్ జితేందర్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, మేనేజర్ మల్లికార్జున్ యాదవ్, టిజిఎన్‌పిడిసిఎల్ అధికారులు పెద్దపల్లి ఆపరేషన్ ఎస్ఇ వి.గంగాధర్, ఆపరేషన్ ఎడిఇ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## ఇందిరా పార్క్ వద్ద ధర్నాలో పాల్గొన్న నాయకులు

గోదావరిఖని,ప్రభాతవార్త:




బిజెపి ఓబిసి మోర్చ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగిన ధర్నా బిజెపి పెద్దపల్లి జిల్లాకు చెందిన నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి నాయకురాలు సోమారపు లావణ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు చేసిన మోసంపై ఈ ధర్నా చేపట్టినట్లు తెలిపారు.కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బిసిల హక్కుల కోసం బిజెపి చేస్తున్న ఉద్యమానికి ఇది బలమైన నిదర్శనమని అన్నారు. బిజెపి ఓబిసి మోర్చా నాయకత్వం బీసీల హక్కుల కోసం సాగిస్తున్న నిరంతర పోరాటానికి ఇది మరో మెరుగైన ఘట్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాసిపేట శివాజీ, రాజగోపాల్, రవీందర్, మహావాది రామన్న, శివ, సంపత్ రావు,రాజేశ్వరరావు, రమేష్, దాసరి శ్రీనివాస్, నవీన్, సంపత్, శ్రీనివాస్, రాకేష్, కమల్ తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగ బద్ధతపై ఢిల్లీ సెమినార్ లో పాల్గొన్న ఇనుముల

మంథని,ప్రభాతవార్త:



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అనుబంధ చట్ట, మానవ హక్కులు, ఆర్టీఐ శాఖ జాతీయ చైర్మన్, సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ బద్ధతపై జాతీయ సెమినార్ కార్యక్రమంలో మంథని కి చెందిన హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ పాల్గొన్నారు. ఈమేరకు శనివారం న్యూఢిల్లీ లోని విగ్యాన్ భవన్ లో జరిగిన "సాంవిధానిక సవాళ్లు సందర్భాలు మరియు మార్గాలు"అనే అంశంపై జరిగిన దేశవ్యాప్త సెమినార్ లో ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,అతిథిగా రాహుల్‌గాంధీ, కె.సి.వేణు గోపాల్, పి.చిదంబరం,తెలంగాణ,కర్ణాటక,హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రులు ఏ.రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖ్, ప్రియాంకగాంధీ, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె.శివ కుమార్ తో పాటు జాతీయ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు భారత దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున న్యాయవాదులు పాల్గొన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం నుండి టీపీసీసీ చట్ట,మానవ హక్కులు,ఆర్టీఐ శాఖ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొనగా, మంథని ప్రాంతానికి చెందిన సీనియర్ న్యాయవాది పొన్నం రవీందర్, సహచర న్యాయవాది నరేష్ రాథో పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు

సిసి రోడ్డు ను ప్రారంభించిన ఐటీమంత్రి

హర్షం వ్యక్తం చేసిన తాజా మాజీ సర్పంచ్ ఎండి మంజూర్

రామగిరి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఐటీ,శాసనసభ వ్యవహారాల మంత్రి దిద్దిళ్ళ శ్రీధర్‌బాబు మంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా లొంక కేసారం తాజా మాజీ సర్పంచ్ ఎండి మంజూర్ శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎండి.మంజూర్ గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా లొంక కేసారం,కల్వచర్ల గ్రామాలకు సంబంధించి పలు అభివృద్ధి పనులతో పాటు కల్వచర్ల కమాన్ నుండి లొంక కేసారం వరకు సీసీ రోడ్డును మంజూరు చేయవలసిందిగా కోరారు. ఉమ్మడి కల్వచర్ల గ్రామ ప్రజల కోరిక మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ప్రజలకు కష్టాలు తీర్చడానికి అభివృద్ధి పనులు చేయిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని కల్వచర్ల గ్రామానికి సిసి రోడ్డుకు నిధులు కేటాయించారు. సీసీ రోడ్డు పూర్తయి శనివారం రోజు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రెండు గ్రామాల్లోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.కల్వచర్ల,లొంక కేసారం గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనుల కోసం మంత్రి శ్రీధర్ బాబును మళ్ళీ కలవడం జరుగుతుందని మంజూర్ పేర్కొన్నారు.

## పెద్ద చెరువు నక్కల తూముకు తలుపును ఏర్పాటు చేయాలి

బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మీనరసయ్య

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని పెద్ద చెరువు నక్కల తూముకు ఎస్సారెస్పీ ఇరిగేషన్ డిపార్ట్మెంట్లు తలుపు ఏర్పాటు చేసి పెద్దాపూర్ పెద్ద చెరువులోని నీటిని వృధా కాకుండా చూడాలని, తక్షణమే తూముకు తలుపులు సాంక్షన్ చేసి పెద్ద చెరువులోని నీటిని వృధా కాకుండా చూడాలని సంకేండ్ల లక్ష్మీనరసయ్య జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ చెరువు ఆయకట్టు కింద 1000 ఎకరాల సాగు అవుతాయని స్థానిక రైతులు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల రైతుల సంతకాల సేకరణ చేసి అందజేశారు.




## మొక్కలు పెంచడంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలి

ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని రూరల్ , ప్రభాతవార్త :



వర్షాకాల సీజన్లో ప్రతి ఒక్కరు మొక్కలను పెంచే విధంగా తగు విధమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.శనివారం మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో మన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రిన్సిపాల్ ఉష ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్

మంథని,ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ (సోమాజిగూడ) వారి సౌజన్యం తో ఆదివారం మంథని పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించే ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను వినియోగించుకోవాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్ తెలిపారు. ఇట్టి మెగా హెల్త్ క్యాంపును రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేస్తారన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎముకలు,గైనకాలజీ,గ్యాస్ట్రో, గుండె తో పాటు వివిధ విభాగాల స్పెషలిస్ట్ డాక్టర్ల చే పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఉచితంగా బిపి, జిఆర్‌బిఎస్, ఇసిజి, బిఎమ్‌డి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. కావున మంథని పట్టణ, మంథని ప్రాంత ప్రజలు పరిసర మండలాల ప్రజలు వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న వారు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకొని సద్వినియోగపరచుకోవాలని నల్మాసు ప్రభాకర్ కోరారు.

## యువత వ్యాపారంలో ముందుండాలి

ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

మంథని రూరల్ ,ప్రభాతవార్త :



యువత వ్యాపార వాణిజ్య రంగాల్లో ముందుండే విధంగా కృషి చేయాలని రాష్ట్ర ఐటీమంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.శనివారం మంథని పట్టణంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన బూడిద బ్రదర్స్ రంజిత్ రమేష్ ఇరానీ చాయ్ హోటల్ ను రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ

వెల్గటూర్,ప్రభాత వార్త:
శనివారం వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ,కళ్యాణ లక్ష్మీ ష్మ, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. గత తెరాస ప్రభుత్వ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా అందించ లేదని, నేటి ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం,నూతన రేషన్ కార్డుల మంజూరి, కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కొనియాడారు.జగిత్యాల జిల్లాలో సుమారు రెండు లక్షల మంది లబ్ధిదారులు రేషన్ కార్డు ద్వారా ప్రయోజనం



పొందుతున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు,200 యూనిట్ల ఉచిత కరెంటు, దివ్యాంగులకు ఉపకరణాలు, తదితర సంక్షేమ పథకాల అమలుతో పేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, పదేళ్ల అధికారంలో ఉన్న తెరాస ప్రభుత్వం చేయలేని పనులను కేవలం అధికారంలోకి వచ్చి 18 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు.

ధర్మపురి వార్త

## వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్

గొల్లపెల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం లక్ష్మీ ష్మపూర్ గ్రామానికి చెందిన గుడ్ల మహేష్ వ్యవసాయ శాస్త్రంలో పిహెచ్డి ఇన్ అగ్రికల్చర్ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ లో ఉన్న తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శనివారం రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. వరిలో ప్రోటీన్ల పరిమాణం, లక్షణాల విశ్లేషణ అంశంపై చేసిన పరిశోధన గాను మహేష్ డాక్టర్ అందుకున్నారు వరిలో ప్రోటీన్ల పరిణామాన్ని విశ్లేషించడం ద్వారా మెరుగైన విత్తనాల అభివృద్ధికి దోహదపడేందుకు ఈ పరిశోధన ఎంతో ఉపయోగపడుతుందని తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జానయ్య అన్నారు లక్ష్మీ ష్మపూర్ గ్రామానికి చెందిన యువకుడు వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్ పొందడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నాయి బ్రాహ్మణులపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు సరికాదు

గొల్లపల్లి, ప్రభాతవార్త :
నాయి బ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని, ఔన్నత్యాన్ని కించపరిచే విధంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడటం సరికాదని తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ యువజన సంఘం కార్యదర్శి ఏనగందుల అశోక్ అన్నారు. నాయి బ్రాహ్మణులు 20 వేలకు అమ్ముడుపోయినట్టుగా తీన్మార్ మల్లన్న మాట్లాడిన వ్యాఖ్యలను నాయి బ్రాహ్మణ సమాజం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కులవృత్తి చేసుకుంటూ ఆత్మగౌరవంగా బ్రతుకుతున్న నాయి బ్రాహ్మణులను కించపరిచే విధంగా మాట్లాడిన మాటలను తీన్మార్ మల్లన్న వెనక్కి తీసుకొని నాయి బ్రాహ్మణ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## అంగన్వాడి పిల్లలకు పలకలు అందజేత

గొల్లపల్లి, ప్రభాతవార్త :



కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన రాఘవపట్నం గ్రామానికి చెందిన ఉత్తం భారతక్క జ్ఞాపకార్థం కుమారుడు రాజు రాఘవపట్నం అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు పలకలను పంపిణీ చేశారు.అన్నింటికంటే మించిన ఆస్తి చదువేనని అమ్మ జ్ఞాపకార్థం పిల్లలకు పలకలను అందించడం సంతోషంగా ఉందని రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ సింగిరెడ్డి రమ, మద్ది జలజ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి అడ్లూరి

గొల్లపల్లి, ప్రభాతవార్త :
మండలంలోని శ్రీరాములపల్లి శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన తునికి శ్రీనివాస్ మృతి చెందారు, గోవిందు పల్లెకు చెందిన బోనగిరి సూర్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్ని విధాలుగా ఆదుకుంటామని లక్ష్మణ్ కుమార్ అన్నారు. వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,నాయకులు దాసరి తిరుపతి , చిర్ర గంగాధర్,రావల్లె గంగన్న, కాల్వ రాజయ్య, జెల్ల అనిల్, లంబ లక్ష్మణ్, కాసారపు ప్రవీణ్, ఒరుగంటి తిరుపతి, కిష్టంపేట రమేష్ రెడ్డి,రేవెల్ల లింగన్న,ఆవునూరి శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



## నృసింహాలయంలో అదనపు న్యాయమూర్తి పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ ష్మనరసింహస్వామి ఆలయాన్ని జగిత్యాల కోర్టు అదనపు న్యాయమూర్తి నారాయణ శనివారం దర్శించుకుని పూజలు నిర్వహిం చారు. అదనపు న్యాయమూర్తి దేవాలయంలోకి రాగానే అర్చకులు అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవాల యంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం ఈవో శ్రీనివాస్ లు స్వామి వారి శేష వస్త్రం తో పాటు ప్రసాదాన్ని ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి కోర్టు న్యాయమూర్తి జానకి, దేవస్థానం పాలక మండలి సభ్యులు తదితరులున్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఆరవెల్లి గ్రామంలో శనివారం నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, గాజుల గంగాధర్, ఉప్పులంచ లక్ష్మణ్, కోరు కంటి రాజేశ్వరరావు, తీర్మాని నరసింహారెడ్డి, వెల్మ సత్యనారాయణ రెడ్డి, రాచకొండ ఆనంద్, సాయిని రవి, బొమ్మన స్వామి, గాలి పెల్లి సత్తయ్య, కంబల్ల తిరుపతి, గాజుల రాకేష్, మడిగెల తిరుపతి, నాగుల రాజశేఖర్ గౌడ్, భోగ లక్ష్మీ ష్మనారాయణ, కాసెట్టి వీరేశం, సొల్లేటి సంతోష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై రైతులకు వ్యవసాయ పరికరాలు.

**ధర్మపురి,ప్రభాతవార్త:**వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం కింద రైతులకు వ్యవసాయ యంత్రాలు, పనిముట్లను రాయితీపై అందించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ ఏడిఏ రాం చందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 26 సంవత్సరంకు గాను వీటికోసం ధర్మపురి డివిజన్ కు రూ.91.42 లక్షలు మంజూరు అయ్యాయని , సబ్సిడీపై యంత్రాలు, పనిముట్లను పంపిణీ కోసం రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. చిన్న కారు రైతులకు 40 శాతం , ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన రైతులకు 50 శాతం సబ్సిడీపై లభిస్తాయని, అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో ఆయన సూచించారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పింగళి వెంకయ్య స్వాతంత్ర్య సమరయోధులు జాతీయ జెండా సృష్టికర్త ఇతను మచిలీపట్నం లో జన్మించాడు ,ఇతను 1916 లోనే జాతీయ జెండా రూపుదాల్చారు ,జాతయోద్యమ సమయంలో మహాత్మా గాంధీ విజయవాడ వచ్చిన సందర్భంగా జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపొందించి కాంగ్రెస్ సమావేశంలో దానిని ప్రదర్శించారు.ప్రతి భారతీయుడు ఎప్పటికీ గర్వించే తీవర్ణ పథకాన్ని రూపొందించి మనకి అందించిన గొప్ప మహనీయుడు పింగళి వెంకయ్య అని తెలిపారు, ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కిరణ్ కుమార్ కిట్టు రాజేందర్ చంద్రన్న మల్లేష్ సిఆర్పిఎఫ్ జవాన్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాలే బిడ్డకు అమృతం

### అంగన్వాడి సూపర్వైజర్లు జానకి, జ్యోతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :
తల్లిపాలే బిడ్డకు అమృతంలాగా పనిచేస్తాయని వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అంగన్వాడి సూపర్వైజర్లు జ్యోతి ,జానకి అన్నారు.తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండలంలోని గొల్లపల్లి, ఇబ్రహీం నగర్ సెక్టార్ ల పరిధిలోని గుంజపడుగు, ఇబ్రహీం నగర్, దమ్మన్నపేట అంగన్వాడి కేంద్రాల లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు జ్యోతి ,జానకి తల్లి పాల ప్రాముఖ్యత గురించి గర్భిణీ స్త్రీలకు వివరించారు. శిశువుకు మాంసకృత్తులు, కొవ్వులు ,పిండి పదార్థాలు, ద్రవాలన్నీ తల్లి ముర్రుపాల ద్వారా అందుతాయి.ఆరు నెలల వరకు తల్లిపాలే బిడ్డకు అమృతహారంగా ఉపయోగ పడతాయన్నారు. శిశువులో యాధ్యి నిరోధక శక్తి పెరిగి వ్యాధులు తక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారన్నారు.బొప్పాయి, క్యారెట్, పాలకూర, సొరకాయ వంటివి తల్లి తీసుకోవడం వల్ల పాలు పడేందుకు దోహదపడతాయని సూపర్వైజర్లు జ్యోతి, జానకి లు అన్నారు.ఈ కార్యక్రమాలలో అంగన్వాడి టీచర్లు ఎల్లంకి మమత, కస్తూరి పద్మ,సైండ్ల రజిత, తాండ్ర రమాదేవి, ఏఎన్ఎం బుజ్జమ్మ, ఆయాలు ఫంగ జ్యోతి, నేరెళ్ల మల్లమ్మ, ఆశ వర్కర్ లు సుమలత లు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

### -ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాతవార్త:



ఇల్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. శనివారం రుద్రంగి మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని అన్నారు.నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపు నిచ్చారు.గత పది సంవత్స రాలుగా పేద ప్రజలకు ఎంతో ఎదురు చూసినా స్వంత ఇంటి కల నేడూ నెరవేరబోతు దన్నారు.అనాడు ఎన్నికల ప్రచా రంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మీకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇండ్లు పొందిన ప్రజలు అభిమానంతో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు పెట్టుకున్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఆర్టీసీ ఉచిత బస్సుతో 200కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకుని ఇటివలే సంబరాలు జరుపు కున్నాం.500లకే సిలిండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 20వేల కోట్ల రుణమాఫీ, రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు పక్కాగా అమలు చేస్తున్నాం.ఈ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని, అమలు కానీ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు గట్ల మీనయ్య, పొద్దుపొడుపు లింగారెడ్డి, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్,బిసి మండల అధ్యక్షుడు గండి నారాయణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎర్రం గంగా నరసయ్య , తర్రే లింగం, మడిశెట్టి అభిలాష్, నాయకులు ఎర్రం రాజలింగం, పల్లి గంగాధర్, మోతి నరసయ్య, పుదరి మహిపాల్,, సూర యాదయ్య, దయ్యాల శ్రీనివాస్, దాసరి గంగరాజం, గండి అశోక్, అధికారులు తాసిల్దార్ పుష్పలత, ఎంపీడీవో నటరాజన్ హౌసింగ్ డిఇ సాజిద్, పిడి శంకర్ రెడ్డి,ఏ ఈ రామ్మోహన్, కార్యదర్శి రాందాస్, స్థానిక పోలీసులు, మహిళలు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ పంట సాగుకు పటిష్ట చర్యలు

### -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### -ఈ ఏడాది సాగు లక్ష్యం రెండు వేల ఎకరాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు పటిష్ట చర్యలు తీసుకుని పక్కా



ప్రణాళిక ప్రకారం లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం 2025 26లో ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు అవగాహన సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పెంచేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆయిల్ పామ్ మొక్కలు సరఫరా చేసేందుకు ప్రీ యూనిక్యూ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కేటాయించిందని తెలిపారు. ఆయిల్ పామ్ నర్సరీని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్ద బోనాల వద్ద రెండు ఎకరాల్లో ఏడాది వయసు ఉన్న మొక్కలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. నీటి పారుదల సౌకర్యం ఉన్న రైతులకు మొక్కలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలాల వారిగా ఎంత టార్గెట్ ఇచ్చారు,



ఎంత పూర్తి చేశారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీ ఎక్కడ ఉంది, దానిలో ఎన్ని మొక్కలు, ఏ విత్తనం వాడుతున్నారని మొక్కలు సరఫరా చేసే కంపెనీ బాధ్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం డ్రిప్ ఇరిగేషన్ అందుబాటులో ఉందని వెల్లడించారు. జనరల్ కేటగిరీ రైతులకు 80 శాతం, సన్న, చిన్న కారు రైతులకు 90 శాతం, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తామని తెలిపారు. జిల్లాలో 772 మంది రైతులు 2280 ఎకరాల్లో సాగు చేస్తున్నారని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం మరో రెండు వేల ఎకరాలు లక్ష్యంగా నిర్ణయించినట్లు కలెక్టర్ వెల్లడించారు. రెండు శాఖల అధికారులు సమన్వయంతో ఆయిల్ పామ్ సాగుతో కలిగే ప్రయోజనాలు వివరించాలని తెలిపారు. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారని వివరించారు. అధికారులు నిర్ణయించిన లక్ష్యం తప్పకుండా పూర్తి చేయాలని సూచించారు. అర్హత, ఆసక్తి ఉన్న రైతులు తమ పరిధిలోని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు . అసైన్డ్ భూముల సాగు చేస్తున్న రైతుల పై దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగు పెంచేలా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డి డి శేఖర్, జిల్లా ఉద్యానవనఅధికారి లత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### - ముత్తారం పిహెచ్‌సిని తనిఖీ చేసిన కలెక్టర్

ముత్తారం, ప్రభాతవార్త.



ప్రజలు వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శనివారం ముత్తారం పిహెచ్‌సిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్‌లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఎంత మంది ఔట్ పేషంట్ వస్తున్నారో ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్‌లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతీ ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని, ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన చికిత్స అందించేందుకు అవకాశాలుంటాయని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలన్నారు. కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అమరేందర్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్య

### - ఉచిత ఆన్‌లైన్ తరగతులను సద్వినియోగం చేసుకోండి
### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడ మహాత్మ జ్యోతి బాపూలే బాలికల పాఠశాల, కళాశాలలో అనకాడమీ ఆన్‌లైన్ డిజిటల్ ఎడ్యుకేషన్‌ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఎంతో ముందు చూపుతో విద్యా శాఖను తన వద్ద ఉంచుకొని బడుగు, బలహీన వర్గాల పిల్లలందరికీ కూడా మంచి విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో అనేక వినూత్న కార్యక్రమాలతో నూతన ఒరవడితో ముందుకు వెళ్తున్నారని అన్నారు. దీనిలో భాగంగా కలెక్టర్ ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించి మహిళా, శిశు సంక్షేమ శాఖ సహకారంతో జిల్లాలోని అన్ని పాఠశాలలకు విస్తరించడం మంచి శుభ పరిణామమని అన్నారు. భోధనతోపాటు అదనంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఆన్‌లైన్ ద్వారా విద్యను కూడా అందించినట్లయితే భవిష్యత్‌లో వారికి ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులకు తెలిపారు. విద్యార్థులు సైతం క్రమశిక్షణతో ఇప్పటి నుంచే ముందు చూపుతో వ్యవహరించాలని, మంచి ఫలితాలు అందుకోవడానికి కృషి చేయాలని సూచించారు. ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

# సమగ్ర రైతు చట్టాన్ని రూపొందించాలి

### - తెలంగాణ రైతు సంఘం


జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర రైతు చట్టాలను రూపొందించి వాటి అమలుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు అన్నదాతల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమగ్ర చట్టాలు లేకపోవడం మూలంగా రైతు అప్పుల పాలవుతూ వ్యవసాయాన్ని వదిలేసి పట్టణాలకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీ అమలు చేయలేమని చేతులెత్తేసిందన్నారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుకు అదనంగా రెండింతలు సీటు కలిపి మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులకు శాస్త్రీయ మద్దతు ధరలు కేంద్ర ప్రభుత్వమే నిర్ణయించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సరిపడే విధంగా ఎరువులు సరఫరా చేయాలని, రాష్ట్రానికి యూరియా కోత విధించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమల్లో రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదన్నారు. రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. భూభారతిలో రైతు సమస్యలకు పరిష్కారం మార్గం రాష్ట్ర ప్రభుత్వమే చూపెట్టాలన్నారు. సాదా బైనమాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో తీవ్రమైన యూరియా కొరత ఉందని వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని, అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని, డిస్ట్రిబ్యూటర్లతో అధికారులు ములాకత్ అయ్యారని ఆరోపించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కురి వాసుదేవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలమారెడ్డి రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి వాసుదేవ్, జిల్లా సహాయ కార్యదర్శులు శీలం అశోక్, జూనుతుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణరంగం కుంటుపడే పరిస్థితి నెలకొంది వెంటనే ఇసుక డంపు యార్డ్ ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు మాజీ మంత్రి జీవన్‌రెడ్డి లేఖ**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లాలో నిర్మాణ రంగానికి కావలసిన ఇసుక స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో నిర్మాణ రంగం కుంటుపడే పరిస్థితి నెలకొన్నదని వెంటనే జిల్లా కేంద్రంలో ఇసుక డాంపైర్డ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు మాజీమంత్రి జీవన్‌రెడ్డి శనివారం లేక రాశారు. సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ నేపథ్యంలో నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుక అందుబాటులోకి తీసుకువచ్చేందుకు జగిత్యాల పట్టణంలో సాండ్ స్టాక్ యాడ్ ఏర్పాటు చేయు చేయాలని నిర్మాణ రంగంలో ఆరంభం నుండి బేస్మెంట్ నుండి స్లాబ్ ఫినిషింగ్ చివరి వరకు ప్రధానంగా వినియోగింపబడే మెటీరియల్ చివరకు నిర్మాణ రంగంలో మరమ్మతులకు సంబంధించి ఇసుక అనేది ప్రధానంగా అవసరం కాబట్టి ఇసుకనుఅందుబాటులో ఉంచటం ఒక విధంగా ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు ఇసుక అందుబాటుకు సంబంధించి జగిత్యాల పట్టణంతో పాటు జగిత్యాల గ్రామీణ ప్రాంత మండలానికి చెందిన గ్రామాలకు స్థానికంగా ఏవిధమైన రివర్స్ గాని వాగులు గాని అందుబాటులో లేకపోవుటం తోపాటు గతంలో జగిత్యాల పట్టణ కేంద్రంగా మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహింపబడిన స్టాక్ పాయింట్ దాదాపు సంవత్సరకాలంపై నుండి నిలిపివేయటంతో నిర్మాణ రంగానికి కావలసిన ఇసుకను పొందుటకు స్థానికంగా ఇసుక అందుబాటులో లేకపోవుటతో నిర్మాణాలు నిలిచిపోయే పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తున్నదని ఇళ్ల నిర్మాణాలకు ఇతర ప్రాంతాల నుండి అక్రమంగా టిప్పర్ ల ద్వారా ఇసుక రవాణా అవుతుండడంతో మధ్య దళారీలు ఇసుక ధరలు పెంచి అధిక మొత్తంలో వసూలు చేస్తుండడతో నూతన భవన నిర్మాణదారులపై ఆర్థిక భారం పడుతుండటంతో నిర్మాణ రంగంలో చేపడుతున్న నిర్మాణాలు నత్తనడకన సాగుతున్న దృష్ట్యా ఇటు నిర్మాణ రంగంపై ఆధారపడిన కార్మికుల ఉపాధిపై ప్రభావం చూపుతుండడం టోపాటు నిర్మాణాల్లో జాప్యంతో మెరిటిల్ ధరలు పెరిగి నిర్మాణవ్యయం పెరుగుతుండడంతో నూతనంగా నిర్మాణాలు చేపట్టేందుకు వెనకడుగు వేస్తున్నారని జగిత్యాల మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహింపబడినటువంటి స్టాక్ పాయింట్ నిర్వహణ లేకపోవుటతో ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా తిరిగి నెలకొల్పబడినచో ఒకవైపు ఇసుక అక్రమ రవాణాను నిలువరింప చేయుటతోపాటు నిర్మాణ రంగానికి ప్రభుత్వపరంగా ఇసుక అందుబాటులోకి తేవటంతో నిర్మాణ దారులపై అదనపు ఆర్థిక భారం కూడా తగ్గించే అవకాశముంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ రంగానికి సంబంధించి ప్రభుత్వ పరంగా ఉచితంగా ఇసుక కల్పించాలని భావిస్తున్నప్పటికీ స్వంత నిర్మాణాలకు సంబంధించి కూడా ఇసుక అందుబాటులో ఉంచవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టేందుకు అవసరమైన ఇసుకను వినియోగదారులకు అందుబాటులో తీసుకువచ్చేందుకు జగిత్యాల పట్టణంలో గాని సమీపానగాని స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయుటకు స్థలాన్ని గుర్తించి ప్రభుత్వం నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని ప్రస్తుతము జగిత్యాల పట్టణానికి సమీపాన దాదాపు 50 కిలోమీటర్ల పరిధిలో సిరిసిల్ల కరీంనగర్ సమీపాన ఇసుక క్వారీలు అందుబాటులో ఉన్నందున జగిత్యాల పట్టణంలో సాండ్ స్టాక్ యాడ్ ఏర్పాటు చేయుటకు జగిత్యాల కరీంనగర్ గీతా విద్యాలయం వైపు పోయే కెనాల్ కు అనుబంధంగా ఉన్న రాజరాజేశ్వరస్వామి దేవస్థానం సర్వేనెంబర్ 171 ఏరియా 3ఏ20జి ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయకలిగినచో అందరికి ఇసుక అందుబాటులోకి రావడంతోపాటు రవాణా భారం తగ్గి, నిర్మాణ రంగం ఊపందుకొని స్థానికంగా మరింత ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశముంటుంది ఈ అంశానికి సంబంధించి అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్ జగిత్యాల డిస్టిక్ మైనింగ్ ఆఫీసర్ జగిత్యాల విజ్ఞప్తి మేరకు 5 సంవత్సరాల లీజు నిమిత్తం సంవత్సరానికి మూడు లక్షల ప్రతిపాదించగా కమిషనర్ ఎండోమెంట్ అట్టి లీస్ ప్రతిపాదనను ఆమోదించటమైనది ఆమోదించారు కావున జగిత్యాల జిల్లా కలెక్టర్ ఇట్టి లీస్ ప్రతిపాదన మెటీరియల్స్ అయి, సాధ్యమైనంత తొందరగా సాండ్ స్టాక్ పాయింట్ ప్రారంభించినచో భవన నిర్మాణ రంగంలో ఇసుక వినియోగదారులకు ఇసుకను స్థానికంగా అందుబాటులోకి తీసుకువచ్చి నిర్మాణ రంగానికి ఊతమివ్వడముతోపాటు అక్రమ ఇసుక రవాణాను కూడా అరికట్ట కలిగే అవకాశముందును కావున ఇట్టి ప్రతిపాదనను అమలు జరిగేవిధంగా తగు చర్యలు చేపట్టగలరని మాజీమంత్రి టి. జీవన్ రెడ్డి కోరారు.

## దుఃఖంలో కూడా నేత్రదానం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**






గోదావరిఖనిలోని జ్యోతి నగర కు చెందిన బండారి రాకేష్ (30) అనే యువకుడు, శనివారం ఇంట్లో ఆత్మహత్య చేసుకోగా.. కొడుకును కోల్పోయిన దుఃఖంలో కూడా ఇద్దరికి చూపును ప్రసాధించడానికి కొడుకు నేత్రాలను తల్లిదండ్రులు దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్లో హరిత హారం వాటర్ ట్యాంకర్ డ్రైవర్ గా పని చేస్తున్న బండారి భద్రయ్య వినోద దంపతులకు కుమారుడు రాకేష్ తోపాటు కూతురు ఉన్నారు. రాకేష్ ఓ ద్విచక్ర వాహనం షో రూంలో మెకానిక్ గా పని చేశాడు. గత మూడు నెలలుగా అనారోగ్య సమస్యలతో ఇంట్లో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి వరకు అందరితో ఆప్యాయంగా పలకరించిన రాకేష్, తెల్లవారేసరి శవమై కనిపించడంతో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. ఇద్దరికి వెలుగులు ప్రసాదించడానికి కొడుకు నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు అంగీకారం తెలుపగా, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఇద్దరికి చూపును ప్రసాధించడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, లయన్స్ క్లబ్ రీజియన్ ఛైర్మెన్ రాజేందర్, జోన్ ఛైర్మెన్ పి. మల్లికార్జున్, అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేందర్ అభినందించారు.

## మండల మహిళా సమాఖ్య లు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత మండల సమాఖ్య ప్రతినిధులపై ఉందని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు. జిల్లా సమాఖ్య కార్యాలయ సమావేశ మందిరం లో జిల్లా సమాఖ్య సమావేశం లో అయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అట్టి సంక్షేమ పథకాలు పేద మహిళలకు అందేలా కృషి చేయాలనీ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా లభిస్తున్న వివిధ ఆదాయభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయించి వారి ఆర్థిక స్థితి గతులను మెరుగు పరిచేలా కృషి చేయాల్సిన బాధ్యత మండల సమాఖ్యలదని అట్టి బాధ్యతలు అమలు పరిచేలా పర్యవేక్షణ జిల్లా సమాఖ్య కృషి చేయాలనీ అలాగే ప్రభుత్వ హాస్టల్స్ కి కాస్మోటిక్స్ సరఫరా మహిళా సంఘాల వారు సప్లయ్ చేయడానికి సెర్ప్ నుండి ఆదేశాలు వచ్చాయని సంబంధిత మండలాల నుండి ప్రపోజల్స్ లాగిన్ లో ఎంట్రీ చేయాలనీ రాబోవు సీజన్ లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలు పెంచేలా చేయడం జరుగుతుందని జిల్లా సమాఖ్య క్యాంటిన్ ని ఇంకా ఆధునిక హంగులు చేసేలా చూడాలని ఉల్లాస్ సర్వే పూర్తి చేయాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు రెండో జత త్వరిత గతిన కుట్టి ఇవ్వాలని అన్నారు జిల్లా సెర్ప్ ఎపిడీ సునీత మాట్లాడుతు మండల గ్రామ సమాఖ్య లు స్వశక్తి సంఘాల పుస్తకాల నిర్వహణ ఆర్థిక లావాదేవీల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని బ్యాంకు లింకేజి స్త్రీనిధి రుణాలు టార్గెట్ ప్రకారం సిబ్బంది తో పూర్తి చేయించాలని మండల సమాఖ్య ఓబీ సభ్యల గ్రామ సమాఖ్యలు స్వశక్తి సంఘాల నిర్వహణ పూర్తి స్థాయిలో సక్రమంగా నిర్వహించేలా ఉండాలని ఖచ్చితంగా సమావేశం లో తీర్మానం చేసి ఉండాలని అన్నారు ఇంకా ఫామ్ నాన్ ఫామ్ సంస్థగత నిర్మాణం మార్కెటింగ్ డ్రెస్ లు కుట్టుట ఇంకా పలు సెర్ప్ కార్యక్రమాల గూర్చి సభ్యలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా డి.పి.యం.లు విజయ భారతి నారాయణ రమేష్ నాగేశ్వర్ రావు స్త్రీనిధి ఆర్. యం. రాం నారాయణ జిల్లా ఎపియంలు కే.చక్రవర్తి,ఆర్. త్రివేణి వి. గంగాధర్ ఏ. శ్రీనివాస్ యం. డి. అహ్మద్ హుస్సేన్ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి. సరోజన ప్రధాన కార్యదర్శి ఎన్. ఆమనీ కోశాధికారి సి. హెచ్. హరిత జెడ్ ఎస్ అసిస్టెంట్ భాగ్య లక్ష్మి 18 మండలాల మండల సమాఖ్యల అధ్యక్షురాళ్ల తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు ఎంతో శ్రేష్టమైనవి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమనవని రామగుండం ఐసిడిఎస్ సిడిపిఓ అలేఖ్య పటేల్ అన్నారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రు పాలు పట్టించాలని అన్నారు. తల్లి పాలలో ఎన్నో పోషకాలు ఉంటాయని, బిడ్డ ఎదుగుదల ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ షరిన్, జమున, మమత, అంగన్‌వాడీ టీచర్లున్నారు.

## ప్రధాని ప్రసంగాన్ని వీక్షించిన రైతులు

**గోదావరిఖని, ప్రభాతవార:**



ఉత్తరప్రదేశ్ వారణాసి నుంచి పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోడీ అనంతరం ఇచ్చిన ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రామగుండం మండలంలోని మేడిపల్లి రైతు వేదిక కేంద్రంగా రైతులు వీక్షించారు. కేంద్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను ఈ ప్రసంగంలో ప్రధాని వినిపించారు. వీక్షించిన వారిలో రామగుండం మండల వ్యవసాయాధికారి కే.ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి కె.శ్రీకాంత్, రైతులున్నారు.

## పాముల రమణను పరామర్శించిన జివిఆర్

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూరు మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్, పచ్చునూర్ గ్రామానికి చెందిన పాముల రమణ తండ్రి నరసయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుమారులైన ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పాముల రమణ, అశోక్, కిషన్ ను, కుటుంబ సభ్యులను శనివారం కరీంనగర్ మాజీ సుడ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు,మాజీ జెడ్పిటిసి శేఖర్‌గౌడ్,పరామర్శించి సానుభూతి తెలిపారు.ముందుగా నరసయ్యచిత్రపటానికి పూలమాలవేసి వారు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, నాయకులు పిట్టల శ్రీనివాస్, రవి, రంజిత్, ప్రవీణ్, శివ, ఎలకపల్లి పౌల్, రంగు సంపత్, బొంగుని శ్రీనివాస్, వసాల భానుచందర్ పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం వాలంటీర్లు శ్రమదానం నిర్వహించారు. కళాశాల భవనాల స్లాబ్ లపై ఉన్న చెట్ల కొమ్మలను, చెత్తను తొలగించి, వర్షం నీరు పైకప్పులపై నిలవకుండా ఉండడానికి అవసరమైన చర్యలను చేపట్టారు. కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి, వరండాలను శుభ్రపరచారు. ప్రిన్సిపాల్ ఆలియా మక్సుద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొట్టాల తిరుపతిరెడ్డి, అధ్యాపకులు కేశెట్టి తిరుపతి, శీలం సునీత తదితరులు పాల్గొన్నారు.